విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 07-03-2025 | సంపుటి : 11 | సంచిక : 54 | పేజీలు : 8 | వెల : రూ 3-00


కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# పుస్తక ఆవిష్కరణ

### ఎన్టీఆర్ ఆదేశాలను తప్పకుండ పాటించేవాళ్లం
### దగ్గుబాటిలో ఇంతటి డెప్త్ ఉందనుకోలేదు
### ప్రపంచచరిత్ర పుస్తకావిష్కరణలో సిఎం చంద్రబాబు




విశాఖపట్నం,మార్చి6: మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రపంచతత్వం, నాయకత్వంపై అధ్యయనం చేసి పుస్తకం రాశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషిస్తారని.. ఆయన పుస్తకం రాస్తారని ఎప్పుడూ అనుకోలేదని.. వెంకటేశ్వరరావులో ఇంత డెప్త్ ఉందని తెలియదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలోని గీతం యూనివర్సిటీలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సీఎం చంద్రబాబు , మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి,ఎంపి శ్రీభరత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తమ కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి అని, వెంకటేశ్వరరావు నా తోడల్లుడు. ఎన్టీఆర్ వద్ద ఇద్దరం అన్నీ నేర్చుకున్నాం. ఆయన పుస్తకం రాస్తారని నేనెప్పుడూ అనుకోలేదు. రచయిత కానటువంటి రచయిత వెంకటేశ్వరరావు. ఎవరూ చేయని సాహసాన్ని ఆయన చేశారు. ప్రపంచ చరిత్రలో ఆది నుంచి ఇప్పటి వరకు మొత్తం వివరాలను పుస్తకంలో పొందు పరిచారు. ఎన్టీఆర్ అప్పుజెప్పిన బాధ్యతలు నెరవేర్చేవాళ్లమి చెప్పారు. ఎన్ని కష్టాలున్నా సంతోషంగా కనిపిస్తారు. కలిసి 40 ఏళ్లు ఉన్నామని.. ఆయనలో ఇంత డెప్త్ ఉందని.. పుస్తకం రాస్తారని ఎప్పుడూ ఊహించలేదని అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఒక డాక్టరని.. ఆయన లైఫ్‌ను చాలా బాగా గడుపుతారని, ఆయన డాక్టర్ ప్రాక్టీస్ చేయకుండా సినిమాలు తీశారని.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, మంత్రిగా పనిచేశారని, ఒకసారి లోక్ సభ, మరోకసారి రాజ్యసభ మెంబర్‌గా ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇప్పటి వరకు ఆయన ఐదు పుస్తకాలు రాశారన్నారు. మొదటిది 'చరిత్రలో కొన్ని నిజాలు' రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 'ఏర్పాటు వాదం ఎందుకొచ్చింది' పుస్తకం రాశారని.. మూడో పుస్తకం.. 'ప్రపంచ తత్వం.. నాయకత్వం' రాశారన్నారు. నాలుగోది.. 'ప్రపంచ దేశాలు..పాలనా వ్యవస్థలు' రాశారు. ఇప్పుడు 'ప్రపంచ చరిత్ర' ఆది నుంచి నేటి వరకు పుస్తకం రాశారని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనతో అందరం ఆవేదన చెందాం. గీతం వంటి ఉత్తమ విద్యాసంస్థను ఏం చేశారో చూశారు. ఇటీవల ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి చొరవను అందరం చూశాం. రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు అది ఉపయోగపడిందని చంద్రబాబు అన్నారు. తెలుగులో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాబోయే తరాలకు జ్ఞానం, విజ్ఞానం అందించాలని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారని.. ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని కొనియాడారు. భారత చరిత్రను కూడా రాయాలని ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావును వెంకయ్య కోరారు.




# అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

### బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నాం
### బాధ్యతగా ఎపికి సహకారం అందిస్తున్నాం
### మీడియాతో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్



విశాఖపట్నం,మార్చి6: భారత్‌పై అమెరికా సుంకాల మోతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. సుంకాల విషయమై చర్చలకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు జరుపుతున్నారని చెప్పారు. భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక వేత్తలు, వివిధ వర్గాల మేధావులతో కేంద్ర బడ్జెట్‌పై విశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏపీకి కేంద్రంతో ముడిపడిన ప్రతి ప్రాజెక్టుకు ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నట్టు పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. 'ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత ఆమోదం ఉంటుందన్నారు. ముఖ్యమైన అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం. ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం. కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు. రోడ్డు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు. ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది' అని ఆర్థిక మంత్రి వివరించారు.కేంద్ర ప్రభుత్వంగా కాదు.. మా బాధ్యతగా ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందిస్తున్నాం అని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..అన్నారు.. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత దేశ వ్యాప్తంగా చర్చలు నిర్వహిస్తున్నాం. మొదట ముంబైలో.. రెండో చర్చ విశాఖలో నిర్వహించాం అన్నారు.. విశాఖలో బ్జడెట్ పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నాం అన్నారు.. ఇక, పోలవరం ప్రాజెక్ట్ కి అధిక ప్రాధాన్యత ఇచ్చాం.. కేంద్ర ప్రభుత్వంగా కాదు, మా బాధ్యతగా సహకారం అందిస్తున్నాం అన్నారు.. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ కు ఎక్కువ మొత్తం కేటాయించాం.. స్టీల్ ఎ÷-లాంట్ ను పునరాభివృద్ధి చేయడానికి 11 వేల కోట్ల సహకారం అందిస్తున్నాం.. పారిశ్రామిక కారిడార్ కు.. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి కూడా సహకారం అందిస్తున్నాం. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నాం అన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు



న్యూఢిల్లీ,మార్చి6: తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంతో కొత్తగా ఎన్నికైన మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో కలిసి పనిచేస్తున్న తమ పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తున్నానన్నారు. కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గపు ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. కొమరయ్య విజయం రెండు రోజుల క్రితమే ఖరారుకాగా, పట్టభద్రుల ఫలితం బుధవారం వెలువడింది. కాగా, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. రెండో ప్రాధాన్య ఓట్లతో అంజిరెడ్డి గెలుపొందారు. రెండు రోజుల పాటు జరిగిన కౌంటింగ్ ప్రక్రియ అడుగడుగునా ఉత్కంఠ రేపింది. బీజేపీ-కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య 'నువ్వానేనా' అన్నట్టుగా గెలుపు దోబూచులాడింది. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పట్టభద్రుల స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 28,686 ఓట్లు చెల్లలేదు.వీటిలో 75,675 బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి, 70,565 కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి, 60,419 ఓట్లు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు వచ్చాయి. నిబంధనల ప్రకారం మొదటి ప్రాధాన్యతలోనే 1,11,672 ఓట్లు పొందిన అభ్యర్థిని విజేతగా ప్రకటించాలి. కానీ మొదటి ప్రాధాన్యంలో ఏ అభ్యర్థికి కూడా అన్ని ఓట్లు రాలేదు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్లు లెక్కించారు. మొత్తం 56 మంది పోటీచేయగా, రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించేందుకు గాను 54 మందిని ఎలిమినేట్ చేస్తూ వచ్చారు. చివరకు బీజేపీ అభ్యర్థికే అత్యధిక ఓట్లు వచ్చాయి. గెలుపు కోటాకు అవసరమైన ఓట్లు రాకపోయినా 5వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యం ఉండడంతో మూడో ప్రాధాన్యానికి వెళ్లకుండా అంజిరెడ్డి గెలిచినట్టు అధికారులు ప్రకటించారు.

# రాహుల్ గాంధీకి రూ. 200 జరిమానా

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఓ కేసు విషయంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఓ న్యాయస్థానం రూ. 200 జరిమానా విధించింది. పదే పదే విచారణకు గైర్హాజరు అవుతున్న నేపథ్యంలో ఈ మేరకు జరిమానా వేసింది. ఏప్రిల్ 14న తదుపరి విచారణకు హాజరుకాకుంటే మాత్రం తీవ్ర చర్యలు ఉంటాయని రాహుల్ గాంధీని తీవ్రంగా హెచ్చరించింది. మహారాష్ట్రలో 2022లో మీడియా



సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. వీర్ సావర్కర్ బ్రిటీష్ సేవకుడని, వారి నుంచి పెన్షన్ కూడా తీసుకు న్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమర యోధుడైన వీర్ సావర్కర్‌ను కించపరిచే విధంగా ఉన్నాయని పేర్కొంటూ నృపేంద్ర పాండే అనే వ్యక్తి యూపీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సెలవు ప్రకటించిన ప్రభుత్వం సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌కు సంబంధించి తాజాగా మరోసారి విచారణ జరిగి ంది. రాహుల్ గాంధీ తరపున న్యాయవాది ప్రన్షు అగర్వాల్ హాజరయ్యారు. ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ బిజీగా ఉన్నారని, వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని కోర్టును కోరారు.

# విద్యార్థుల ఆత్మహత్యలు బాధాకరం

### ఘటనలపై పూర్తిస్థాయి విచారణ
### : మంత్రి నారా లోకేశ్



అమరావతి,మార్చి6: విద్యాసంస్థల్లో పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని మంత్రి లోకేశ్ అన్నారు కళాశాల విద్యార్థుల ఆత్మహత్యలపై శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. పలు సమస్యలతో పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ర్యాగింగ్, ఒత్తిడి, ఫీజుల చెల్లింపు వల్ల ఎక్కువగా పిల్లలు ఆత్మహత్యలకు కారణాలవుతున్నాయన్నారు. పాఠశాల విద్యలోనూ మానసికంగా వేధిస్తున్నారనే అంశాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు.స్కూళ్లలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని నారా లోకేష్ అన్నారు. పిల్లల్లో విద్యాపరంగా ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం చాలా సీరియస్‌గా భావిస్తుందని పేర్కొన్నారు. ఆత్మహత్యలపై నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపైనా ఉందని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాల లకు 12 లక్షల మంది పిల్లలు దూరవయ్యారని అన్నారు. చాలా మంది ప్రైవేటు విద్యా సంస్థలవైపు వెళుతున్నారని చెప్పుకొచ్చారు.

# వైఎస్ ఫ్యామిలీ ఆస్తి వివాదం..
# జగన్ పిటిషన్‌పై విచారణ

వైఎస్ ఫ్యామిలీలో ఆస్తి వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. వైఎస్ విజయలక్ష్మి, షర్మిల షేర్లను అక్రమంగా బదిలీ చేసుకున్నారంటూ నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌ను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశ్రయించారు. కాగా, ఇవాళ (గురువారం) ఈ కేసుపై ఎన్సీఎల్టీ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తల్లి విజయలక్ష్మి, చెల్లి షర్మిల షేర్లు అక్రమంగా బదిలీ చేసుకున్నారంటూ జగన్ పిటిషన్‌లో తెలిపారు. షేర్ల బదిలీ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని కోరారు.వైఎస్ విజయలక్ష్మి, షర్మిల, సండూర్ పవర్ లిమిటెడ్, రిజిస్టర్ ఆఫ్ కంపెనీస్‌ని ఆయన ప్రతివాదులుగా పేర్కొన్నారు. మరోవైపు జగన్‌తో సహా షర్మిల, ఇతర ప్రతివాదులు ఎన్సీఎల్టీలో మధ్యంతర పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి వాదిప్రతివాదులు సమయం కోరారు. దీంతో తదుపరి విచారణను ఏప్రిల్ 3వ తేదీకి ఎన్సీఎల్టీ వాయిదా వేసింది.అయితే, సరస్వతి పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాటాల బదలాయింపులో షర్మిలను జగన్ అనవసరంగా లాగుతున్నారని ఇటీవల వైఎస్ విజయలక్ష్మి పేర్కొన్నారు. జగన్, తన భార్య భారతి రెడ్డి ట్రైబ్యునల్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని విజయలక్ష్మి నివేదించారు. సరస్వతి వాటాలపై సర్వహక్కులూ తనవేనని పేర్కొన్న విజయలక్ష్మి.. ఆస్తి వివాదాలతో తనను కోర్టులో నిలబెట్టారని, పిల్లల మధ్య వివాదంతో ఏ తల్లీ కోరుకోని విధంగా నిస్సహాయంగా కోర్టులో నిలబడాల్సి వచ్చిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనను ఇంత ఆవేదనకు గురిచేయడం జగన్, భారతిరెడ్డికి ఏ మాత్రం సరికాదన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 07-03-2025

## రియల్ వార్ గా మారుతున్న ట్రేడ్ వార్

గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదంతో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన డొనాల్డ్ ట్రంప్. ఇప్పుడు దేశాన్ని ఆ దిశగా మార్చేందుకు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఖర్చుల తగ్గింపుపై దృష్టి పెట్టారు. మరోవైపు వివిధ దేశాల నుంచి అమెరికా దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను పెంచుతున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై సుంకాలను 25 శాతం పెంచారు. మార్చి 4వ తేదీ నుంచి సుంకాల పెంపు అమలులోకి వచ్చింది. అయితే దీనిపై స్పందించిన చైనా డబ్ల్యూటీసీలో పిటిషన్ వేస్తామని ప్రకటించింది. కానీ, ఇప్పటి వరకు ఆదిశగా అడుగు వేయలేదు. దీంతో ట్రంప్.. మొదట సుంక 10 శాతం పెంచుతామని తెలిపారు. ఇప్పుడు దానిని రెట్టింపు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం స్పందించింది. ఈమేరకు ఎక్స్‌లో ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా చైనాతో సమానంగా సంప్రదింపులు జరపాలని రాయబార కార్యాలయం నొక్కి చెప్పింది. "ఫెంటానిల్ సమస్యను అమెరికా నిజంగా పరిష్కరించుకోవాలనుకుంటే, ఒకరినొకరు సమానంగా చూసుకోవడం ద్వారా చైనాతో సంప్రదించడమే సరైన పని అని పేర్కొంది. అమెరికా యుద్ధాన్ని కోరుకుంటే, అది సుంకాల యుద్ధం అయినా, వాణిజ్య యుద్ధం అయినా లేదా మరేరకమైన యుద్ధంఅయినా పోరాడటానికి సిద్ధమే' అని పోస్టులు స్పష్టం చేసింది. చైనా దిగుమతులపై సుంకాల పెంపునకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఫెంటానిల్ సమస్యను తోసిపుచ్చింది. తన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి చైనా తీసుకున్న చర్యలు చట్టబద్ధమైనవి, అవసరమైనవని మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు.అమెరికన్ ప్రజల సద్భావన దృక్పథంతో ఫెంటానిల్ సమస్యను పరిష్కరించడానికి అమెరికాకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా తెలిపింది. కానీ, అమెరికా చైనాపై నిందలు మోపడానికి యత్నిస్తోందని ఆరోపించింది. సుంకాల పెంపుతో చైనాపై ఒత్తిడి, బ్లాక్‌మెయిల్‌చేయడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. వారు తమకు సహాయం చేసినందుకు మమ్మల్ని శిక్షిస్తున్నారు. ఇది అమెరికా సమస్యను పరిష్కరించదని స్పష్టం చేసింది.అమెరికా, చైనా మధ్య మొదలైన ట్రేడ్ వార్.. రియల్ వార్‌కు దారి తీస్తుందా అన్న చర్చ జరుగుతోంది. అమెరికా చర్యలకు దీటుగా చైనా స్పందించడం చూస్తుంటే ఎక్కడా తగ్గేది లేదు అన్నట్లుగా చైనా ఉంది. ఈ నేపథ్యంలో ట్రేడ్ వార్ ఇలాగే కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇది అమెరికా వ్యతిరేక దేశాలను ఏకం చేస్తుందని అభిప్రాయపడుతున్నారుట్రంప్ పరిపాలన చైనా వస్తువులపై అదనంగా 10 శాతం సుంకాన్ని విధించింది, ఇప్పటికే అమలులో ఉన్న 10 శాతానికి జోడించబడింది. ఈ సుంకాలు అమల్లోకి వచ్చాయి. ఇదే అంశంపై కెనడా, మెక్సికో నుంచి దిగుమతులపై కూడా ఇలాంటి సుంకాలు వర్తింపజేయబడ్డాయి. ఈ చర్యలు వాణిజ్య ఉద్రిక్తతలను పెంచాయి, ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి మరియు ఇప్పటికే దీర్ఘకాలిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అమెరికన్లకు ఖర్చులను పెంచుతాయి. ఫెంటానిల్, దాని పూర్వగామి రసాయనాల ప్రవాహాన్ని అరికట్టడానికి అగ్ర మూడు యూఎస్ వాణిజ్య భాగస్వాములు తగినంతగా చేయలేదని ట్రంప్ ఆరోపించిన తర్వాత, వార్షిక వాణిజ్యంలో దాదాపు 2.2 ట్రిలియన్లకు అంతరాయం కలిగించే సుంకాలు ప్రవేశపెట్టబడ్డాయి.ఇక తన ఆరువారాల పాలనపై కాంగ్రెస్ ముందు మాట్లాడిన ట్రంప్, ఏప్రిల్ 2న మరిన్ని సుంకాలను అమలు చేస్తామని ప్రకటించారు, వాటిలో 'పరస్పర సుంకాలు' మరియు దీర్ఘకాలిక వాణిజ్య అసమతుల్యతలను పరిష్కరించడానికి ఉద్దేశించిన ఇతర నాన్?టారిఫ్ చర్యలు ఉన్నాయి. 'ఇతర దేశాలు దశాబ్దాలుగా మనపై సుంకాలను ఉపయోగిస్తున్నాయి, ఇప్పుడు మన వంతు వచ్చింది' అని ట్రంప్ అన్నారు, భారతదేశం, దక్షిణ కొరియా, యూరోపియన్ యూనియన్, చైనా, ఇతర దేశాలు అమెరికా వస్తువులపై విధించిన అధిక సుంకాలను ప్రస్తావించారు.అమెరికా సుంకాలపై చైనా ప్రతిస్పందన మరింత జాగ్రత్తగా ఉంది, కానీ దాని స్పందన తక్కువ కాదు. అమెరికా విధించిన 10% సుంకాలను చైనా 'వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరు' అని వ్యాఖ్యానిస్తూ వ్యతిరేకించింది. చైనా ఇంకా పూర్తి స్థాయి ప్రతీకార సుంకాలను ప్రకటించలేదు, కానీ చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ సుంకాలను ప్రపంచ వాణిజ్య సంస్థలో సవాలు చేస్తామని పేర్కొంది, ఇది అంతర్జాతీయ వాణిజ్య నియమాలను ఉల్లంఘిస్తుందని ఆరోపించింది. చైనా అధికారులు 'తగిన ప్రతిచర్యలు' తీసుకుంటామని హెచ్చరించారు, ఇందులో అమెరికా ఉత్పత్తులపై సుంకాలు, ఎగుమతి నియంత్రణలు, లేదా యువాన్ (చైనా కరెన్సీ) విలువను తగ్గించడం వంటివి ఉండవచ్చు. చైనా ఈ విషయంలో ట్రంప్‌తో సంభాషణల ద్వారా ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు, ఎందుకంటే చైనా ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే పెద్ద ఎదురుదెబ్బలను ఎదుర్కొంటోంది.ఈ ప్రతీకార సుంకాలు అమెరికా ఎగుమతులను దెబ్బతీస్తాయి, ముఖ్యంగా రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభావం పడుతుంది. అమెరికాకు కెనడా అతిపెద్ద చమురు సరఫరాదారు కాబట్టి, ఇది ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది: చైనా ప్రతీకారం ఇంకా పూర్తిగా స్పష్టంగా లేనప్పటికీ, గతంలో ట్రంప్ మొదటి పర్యాయంలో విధించిన సుంకాలకు ప్రతిగా అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు (సోయాబీన్స్ వంటివి) మరియు టెక్ ఉత్పత్తులపై సుంకాలు విధించింది. ఇప్పుడు కూడా ఇలాంటి చర్యలు తీసుకోవచ్చు.అమెరికా: సరఫరా గొలుసులు దెబ్బతిన వచ్చు, మరియు ఆర్థిక వద్ధి మందగించవచ్చని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# మహిళా ఉద్యోగులకు ఫుల్ డిమాండ్

హైదరాబాద్, మార్చి 6, భారత్ జాబ్ మార్కెట్ గణనీయమైన పురోగతి కనిపిస్తున్నట్లు తాజా గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాదితో పోల్చితే 2025 లో మహిళలకు ఉద్యోగ అవకాశాలు 48% పెరిగినట్లు ఫౌండిట్ నివేదిక వెల్లడించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ), మానుఫ్యాక్చరింగ్, హెల్త్‌కేర్ వంటి కీలక పరిశ్రమల్లో ఈ వృద్ధి కనిపిస్తున్నట్లు పేర్కొంది. అంతేకాకుండా ప్రస్తుతం వస్తున్న కొత్త టెక్నాలజీలో నిష్ణాతులైన వారికి జాబ్ మార్కెట్లో విపరీతమైన డిమాండ్ కూడా ఉంది. ఇవన్నీ మహిళకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తున్నట్లు ఫౌండైట్ ఎఖ-మార్కెటింగ్ అనుపమ భీమ్రాజ్కా అంటున్నారు. ఆఫీస్ నుంచి చేసే ఉద్యోగాల్లో 55 శాతం పెరుగుదల గమనించాం. ఇది యజమాని ప్రాధాన్యతలలో మార్పును సూచిస్తుంది. జీతం సమానత్వం, అభివృద్ధి చెందుతున్న పని-మోడ్ ప్రాధాన్యతలు వంటి రంగాలలో సవాళ్లు కొనసాగుతున్నప్పటికీ.. 2025లో మహిళల శ్రామిక శక్తి భాగస్వామ్యం ప్రోత్సాహకరంగా ఉందని ఆమె అన్నారు. 2025లో మహిళా ఫ్రెషర్స్ కి ఉద్యోగాలు ఇచ్చేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నట్లు ఫౌండిట్ నివేదిక చెబుతుంది. 0 నుంచి 3 ఏళ్ల అనుభవం ఉన్న మహిళలకు 53 శాతం ఉద్యోగ అవకాశాలు, 4 నుంచి 6 యేళ్ల అనుభవం ఉన్నవారికి 32 శాతం ఉద్యోగ అవకాశాలు.. ఇలా అనుభవ స్థాయిలు పెరిగేకొద్దీ ప్రాతినిధ్యం తగ్గుతుంది. ఇక 7 నుంచి 10 యేళ్ల అనుభవం ఉన్నవారికి 11 శాతం, 11 నుంచి 15 యేళ్ల అనుభవం ఉన్న వారికి 2 శాతం, 15 కంటే ఎక్కువ యేళ్ల అనుభవం ఉన్నవారికి కేవలం 1% మాత్రమే ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా ఫ్రెషర్స్‌కి ఈ ఏడాది బాగా కలిసివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఐటీ, హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్‌ఆర్, మార్కెటింగ్‌లో మొత్తం ఉద్యోగాల్లో మహిళలకు దాదాపు 25 శాతం డిమాండ్ ఉంది. వైట్-కాలర్ వర్క్‌ఫోర్స్‌లో ఐటీలో అత్యధికంగా 23%, ఆ తర్వాత బీఎఫ్ఎస్ఐలో 11%, విద్యలో 6% మహిళలు యజమానులుగా కొనసాగుతున్నారు. రంగాల వారీగా పోల్చి చూస్తే ఐటీ/కంప్యూటర్లు-సాఫ్ట్‌వేర్ రంగాల్లో మహిళలు యజమానులుగా కొనసాగుతున్నప్పటికీ దీని వాటా ఫిబ్రవరి 2024లో 36% ఉంటే ఫిబ్రవరి 2025లో 34%కి స్వల్పంగా తగ్గింది. ఇక మహిళా నియామకాలు, సిబ్బంది ఉద్యోగాల్లో 24% నుంచి 20%కి, బీఎఫ్ఎస్ఐ 23% నుంచి 21%కి తగ్గాయి. అయితే అడ్వర్‌టైజ్‌మెంట్లు, మార్కెట్ రీసెర్చ్, పబ్లిక్ రిలేషన్స్, ఈవెంట్స్ రంగాల్లో మాత్రం మహిళల భాగస్వామ్యం 8% నుంచి 11%కి పెరిగాయి. అలాగే ఇంజనీరింగ్, ఉత్పత్తి రంగాల్లో కూడా 6% నుంచి 8%కి పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో మహిళల భాగస్వామ్యం పెరగడం మరొక ముఖ్యమైన ధోరణి. ప్రస్తుతం 26% మంది మహిళలు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి స్పెషల్ టెక్నాలజీ విభాగాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. అలాగే దేశంలో ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలు (టైర్ 1) వెలుపల మహిళా నిపుణుల సంఖ్య పెరుగుతోంది. నివేదిక ప్రకారం.. 2025లో టైర్ 1 నగరాల్లో మహిళలు ఉద్యోగాలలో 41% ఉంటే.. నాసిక్, సూరత్, కోయంబత్తూర్, జైపూర్ వంటి టైర్ 2, టైర్-3 నగరాల్లో 59% ఉన్నారు. ఇది కంపెనీల నియామక వ్యూహాలలో మార్పును సూచిస్తుంది.

# గూగుల్ హెడ్ గా మహేష్ బాబు హీరోయిన్



హైదరాబాద్, మార్చి 6, కొంతమంది హీరోయిన్లు కేవలం కొన్ని సినిమాలకు మాత్రమే పరిమితం అవుతారు. పాపం ఈ అమ్మాయి పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది, ఎక్కడ ఉంది ఏమి చేస్తుంది అని మనం టీవీ లో ఎప్పుడైనా వాళ్లకు సంబంధించిన సినిమా వచ్చినప్పుడు అనుకుంటూ ఉంటాము. కానీ వాళ్ళు స్టార్ హీరోయిన్ కంటే అత్యున్నత హోదాలో ఉన్నారనే విషయం తెలుసుకొని ఆశ్చర్యపోతుంటాము. చాలా మంది హీరోయిన్లు కెరీర్ లో అవకాశాలు తగ్గిన తర్వాత వేరే రంగాన్ని ఎంచుకొని ఉన్నత స్థానాన్ని అధిరోహించిన సందర్భాలు ఉన్నాయి. ఐపీఎస్, రంగంలోకి అడుగుపెట్టి రాణించిన వారు, అదే విధంగా ఐటీ రంగంలో సాఫ్ట్ ఇంజినీర్లు గా రాణించేవాళ్ళు ఉన్నారు. అలాంటి హీరోయిన్ గురించే ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నాం. ఈమె గతంలో సూపర్ స్టార్ మహేష్ బాబు తో కలిసి ఒక సినిమా చేసింది. బాలీవుడ్ లో అయితే అనేక సినిమాల్లో హీరోయిన్ గా నటించింది.కానీ ఇప్పుడు ఈమె గూగుల్ కి హెడ్ గా వ్యవహరించే స్థాయికి ఎదిగింది. ఆమె పేరు మయూరి కాంగో. ఈమె సూపర్ స్టార్ మహేష్ బాబు మూడవ చిత్రం వంశీ లో ఒక హీరోయిన్ గా చేసింది. ఆ సినిమాలో మెయిన్ హీరోయిన్ నమ్రత శిరోడ్కర్ అనే విషయం అందరికీ తెలిసిందే. కానీ ఆ చిత్రంలో ఒక చిన్న క్యారక్టర్ చేసింది. ఈమె 1995 వ సంవత్సరం లో నసీం అనే బాలీవుడ్ చిత్రం ద్వారా వెండితెర అరంగేట్రం చేసింది. ఆ తర్వాత పలు బాలీవుడ్ సినిమాల్లో హీరోయిన్ గా, క్యారక్టర్ ఆర్టిస్టుగా నటిస్తూ వచ్చిన ఈమె 2000 సంవత్సరం లో మహేష్ బాబు హీరోగా నటించిన 'వంశీ' చిత్రం ద్వారా మన టాలీవుడ్ ఆడియన్స్ కి పరిచయమైంది. అప్పటి వరకు ఏడాది కి ఒక్క సినిమా మాత్రమే చేస్తూ వచ్చిన మయూరి, 2000 సంవత్సరం లో మాత్రం 5 సినిమాల్లో నటించింది.ఆ తర్వాత 2003 వ సంవత్సరం లో ఆదిత్య ధిల్లాన్ అనే ప్రముఖ ఔఖీఎ ని పెళ్ళాడి సినిమాలకు దూరమైంది. 2008 వ సంవత్సరం లో మాత్రం 'కాశ్మీర్ హమారా హై' అనే సినిమాలో కనిపించింది కానీ, ఆ తర్వాత సినిమాలకు శాశ్వతంగా దూరమైంది. పెళ్లి తర్వాత న్యూ యార్క్ సిటీ లో మార్కెటింగ్ అండ్ ఫైనాన్స్ లో ఎంబియే పూర్తి చేసిన మయూరి, ఆ రంగం లో ఎంతో గొప్పగా రాణించింది. ఎన్నో అంతర్జాతీయ సంస్థల్లో సేవలు అందించిన ఈమె, ప్రస్తుతం గూగుల్ లో ఇండియా ఇండస్ట్రీ హెడ్ ఫర్ ఏజెన్సీ బిజినెస్ రోల్ లో పని చేస్తుంది. ఈమె నెల జీతం లక్షల్లో ఉంటుంది. ఒక స్టార్ హీరోయిన్ సంవత్సరం మొత్తం కష్టపడి పని చేసి సంపాదించే డబ్బులను ఈమె కేవలం ఆరు నెలల్లో సంపాదిస్తుంది. దీనిని బట్టి ప్రస్తుతం ఆమె రేంజ్ ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

# 45 రోజుల్లో రూ. 30 కోట్ల లాభం

లక్నో మార్చి 6,మహాకుంభమేళా చాలా మంది రాతల్ని మార్చేసింది. ఆన్ లైన్ లో వైరల్ అయిన మోనాలిసా భోంస్లే మాత్రమే కాదు.. ఇలా బయటకు తెలియని చాలా మంది సూపర్ స్టార్లు అయ్యారు. కోట్లకు కోట్లు సంపాదించుకున్నారు. అలాంటి వారిలో ఒకరు బోటు యజమని. ఆయన నెరన్నరలో ఏకంగా ముప్పై కోట్ల రూపాయలు సంపాదించారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సందర్భంగా జరిగిన భారీ ఆర్థిక కార్యకలాపాలను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వివరించారు. వివిధ రంగాలలో 3 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయన్నారు.

పడవ నడిపే కుటుంబం ఎంత సంపాదించిందో యోగి ఆదిత్యనాథ్ వివరించారు. 130 పడవలను నిర్వహిస్తున్న ఒక కుటుంబం 45 రోజుల్లో రూ. 30 కోట్ల లాభం ఆర్జించిందని, ప్రతి పడవ రోజుకు యాభైవేలకుపైగా సంపాదించారని తెలిపారు. 45 రోజుల్ వారు 30 కోట్లు లాభం పొందారు... అంటే ప్రతి పడవ రూ. 23 లక్షలు సంపాదించిందని సీఎం తెలిపారు. మహా కుంభ్‌కు ప్రభుత్వం రూ.7,500 కోట్లు పెట్టుబడి పెట్టింది. పన్నుల రూపంలో అంత కంటే ఎక్కువగా వచ్చాయని సీఎం తెలిపారు. మహా కుంభ్ ద్వారా మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున కల్పించామని 14 ఫ్లైఓవర్లు, తొమ్మిది అండర్‌పాస్‌లు ,12 కారిడార్లు నిర్మించామన్నారు. భారత జీడీపీ వృద్ధికి ఇవన్నీ ఉపయోగపడతాయన్నారు. అయితే మహాకుంభ్‌లో జరిగిన ఖర్చు ఎక్కువగా ఆహారం, నిత్యావసరాలు, పడవ ప్రయాణాలు, స్థానిక కొనుగోళ్లు, నమోదుకాని చిన్న వ్యాపారాల ద్వారా జరిగిందని నిపుణులు చెబుతున్నారు. వీటి ద్వారా జీఎస్టీ రాదని అంటున్నారు. ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం సంగతి కృన పెడితే ఆహారం, నిత్యావసరాలు, పడవ ప్రయాణాలు, స్థానిక కొనుగోళ్లు, నమోదుకాని చిన్న వ్యాపారాలను చేసుకుంటున్న వారు మాత్రం పెద్ద ఎత్తున లాభపడ్డారని అర్థం చేసుకోవచ్చు. కొన్ని పడవల ద్వారానే కోటీశ్వరుడు అయ్యారంటే.. మిగిలిన వ్యాపారులు కూడా అదే స్థాయిలో సంపాదించి ఉంటారని.. ఎన్నో వేల మంది జీవితాలను మహాకుంభ్ మార్చేసి ఉంటుందని అంటున్నారు.

# సింగిరెడ్డిపల్లి లో ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య

కమాన్ పూర్ ఆర్జీ-2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా వకిల్ పల్లి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామమైన సింగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు తేది:-07 శుక్రవారం రోజున ఉ. 9 గం.ల నుండి సింగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో నిష్ణాతులైన సింగరేణి వైద్యులచే అన్నీ రకాల వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని డిజిఎం పర్సనల్ ఉ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ తెలిపారు.కావున సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రజలు ఎక్కువ మంది హాజరై ఆర్జీ-2 ఏరియా సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# వ్యూహాల్లో కిషన్...మండలి ఎన్నికల్లో స్వీప్...

హైదరాబాద్, మార్చి 6, ఎవరైనా గట్టిగా కొడతారు.. లేకపోతే గురి చూసి కొడతారు.. ఈయనేంట్రా పద్ధతిగా అంటు కట్టినట్లుగా కొట్టాడు" అని ఓ సినిమాలో డైలాగ్ ఉంటుంది. ఇది ప్రస్తుత తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సరిగ్గా సరిపోతుంది. తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు బీజేపీ గెల్చుకుంది. అభ్యర్థుల ఎంపిక నుంచి.. పోలింగ్ లో ఓట్లు వేయించుకునే వ్యూహం వరకూ తనదైన వ్యూహాలతో నడిపించిన కిషన్ రెడ్డి సైలెంట్ గా కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బకొట్టారు. అధికారంలో ఉన్న పార్టీ నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీని గెలుచుకోవడం అంటే చిన్న విషయం కాదు. కానీ ఉత్తర తెలంగాణలోని నాలుగు జిల్లాల్లో బీజేపీని బలోపేతం చేయడమే కాదు... సానుభూతి పరుల్ని ఓటర్లుగా మార్చే వ్యూహంలో కిషన్ రెడ్డి తనదైన నాయకత్వాన్ని చూపించారు.తెలంగాణలో బీజేపీకి ప్రజల మద్దతు పూర్తి స్థాయిలో లభిస్తోందని దాన్ని ఓట్లుగా మార్చుకునే మెకానిజాన్ని కిషన్ రెడ్డి ఓ ప్లాన్ ప్రకారం ఏర్పాటు చేసుకుంటూ పోయారు. ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తాయని తెలిసిన వెంటనే.. కార్యాచరణ ప్రారంభించారు. పట్టభద్రుల నియోజకవర్గం నాలుగు ఉత్తర తెలంగాణ ఉమ్మడి జిల్లాల్లో ఉంటుంది. అంటే టీచర్స్ నియోజవర్గాలు రెండింటిని కలుపుకుంటే 13 జిల్లా, 42 అసెంబ్లీ స్థానాలు, 270 మండలాలు, ఆరు లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో ఈ ఎన్నికలు జరిగాయి. అన్ని చోట్లా ప్రతి గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్‌ను చేరేలా పకడ్బందీ ప్రచార ప్రణాళికను .. ప్రతి ఒక్క ఓటర్‌ను మూడు, నాలుగు సార్లు కలిసేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి కిషన్ రెడ్డి ప్రచారం చేశారు. ఈ వ్యూహాన్ని కాంగ్రెస్ అర్థం చేసుకోలేకపోయింది.. ఛేధించలేకపోయిందని.. ఫలితాలను బట్టి అర్థమవుతోంది. టీచర్స్ నియోజకవర్గంలో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కొమురయ్య గెలిచారు. పట్టబద్రుల నియోజకవర్గంలో అత్యంత హోరాహోరీగా జరిగినా ఓట్లు చీల్చే వ్యూహాలను కాంగ్రెస్ పార్టీ పాటించినా బీజేపీ విజయాన్ని ఆపలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మరోసారి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డికి .. ఆ ఎన్నికలను ఎదుర్కొనే విషయంలో సమయం సరిపోలేదు. ఓ వైపు కేంద్ర మంత్రిగా ఈశాన్య రాష్ట్రాల గురించి పట్టించుకుంటూనే తెలంగాణలో ఎన్నికలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అయిపప్పటికీ.. పార్టీ ఒక్క అసెంబ్లీ స్థానం నుంచి ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు చేరింది. ఓటు బ్యాంక్ 14 శాతానికి చేరింది. అంతకు ముందు ఈ ఓటు బ్యాంక్ ఆరు శాతం వరకే ఉండేది. ఈ ఉత్సాహంతో కిషన్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలపై గురి పెట్టారు. ఐదు నెలల్లోనే పార్టీని ఆయన బలోపేతం చేశారు. మోదీ చరిష్మాను ఉపయోగించుకుని .. లోక్ సభ ఎన్నికల్లో గరిష్టంగా సీట్లు తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. ఎనిమిది పార్లమెంట్ సీట్లలో బీజేపీ తిరుగులేని విజయం సాధించింది. రెండు, మూడు చోట్ల మినహా అన్ని చోట్ల రెండో స్థానంలో నిలిచింది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంక్ 35 శాతానికి పెరిగింది. అంటే అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఉంది. లోక్ సభ ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వచ్చిన మెజార్టీలు చూస్తే.. 40 స్థానాల్లో బీజేపీ ఆధిక్యం లభించింది. ఆ తర్వాత ఇక వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. భారతీయ జనతా పార్టీలో కింది స్థాయి నుంచి ఎదిగిన నేత కిషన్ రెడ్డి. ఆయనకు పార్టీ భావజాలంపై, విధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటుంది. ఏ మాత్రం పార్టీ లైన్ దాటరు. ఇప్పటి వరకూ ఆయన వివాదాస్పదంగా చేసిన ఒక్క ప్రకటన ఉండదు. అలాగని పార్టీ విధానాలను బలంగా చెప్పలేదన్న అభిప్రాయం కూడా ఉండదు. బీజేపీ ఐడియాలజీని ఎంత బలంగా చెబుతారంటే..ఆయన మాటల్ని ఎవరూ వివాదాస్పదం చేయలేరు. అలాంటి రాజకీయంతోనే బీజేపీని బలోపేతం చేస్తూ వస్తున్నారు. ఇతర నేతలపై పరుషంగా మాట్లాడితేనో.. తిట్లందుకుంటేనో వార్తల్లో ఉంటామని.. దాని వల్ల పార్టీకి నష్టం జరుగుతుంది. అందుకే ఎప్పుడు అలాంటి రాజకీయం చేయరు. కానీ రాజకీయంగా ఎప్పుడూ పార్టీ విధానాలు, భావజాలం విషయంలో రాజీపడరు. తెలంగాణ బీజేపీకి అలాంటి పునాదులు వేసిన కిషన్ రెడ్డి .. ఇప్పుడు విజయాల పరంపరంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడంలో కిషన్ రెడ్డి స్టైల్ ను జాతీయ నాయకత్వాన్ని కూడా ఆకర్షించింది. అందుకే పార్టీ పరంగా అయినా పాలన పరంగా అయినా కీలకమైన బాధ్యతల్ని అప్పగిస్తూ వస్తున్నారు. మొదటగా కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ చేశారు కానీ కొద్ది కాలానికే ఆయనకు కేబినెట్ మంత్రిగా ప్రమోషన్ లభించింది. ఐదుగురు సహాయ మంత్రులు కిషన్ రెడ్డి శాఖలను చూసేందుకు ఉండేవారు. వెంటనే మరోసారి మోదీ కేబినెట్ లో చోటు దక్కించుకున్నారు. కిషన్ రెడ్డి పనితీరుపై నమ్మకంతోనే కేంద్రమంత్రిగా ఉంటూనే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కూడా కొనసాగించారు. మామూలుగా అయితే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే.. పార్టీ పరమైన బాధ్యతల నుంచి విముక్తి చేస్తారు. రెండింటికి న్యాయం చేయలేరని అనుకుంటారు. కానీ కిషన్ రెడ్డి పనితీరుపై కేంద్ర పెద్దలకు ఉన్న నమ్మకం వల్ల ఆయనను కొనసాగించారు. గతంలో అమిత్ షా మాత్రమే జాతీయ అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా కొనసాగారు. ప్రధాని మోదీతో కలిసి కింది స్థాయి నుంచి కలిసి పని చేశారు కిషన్ రెడ్డి. ఆయన నిజాయితీ, కష్టపడే తర్వాత మోదీకి బాగా తెలుసు. జాతీయ నాయకత్వం మద్దతుతో కిషన్ రెడ్డి తెలంగాణలో బీజేపీని బలోపేతం చేస్తున్నారు. కిషన్ రెడ్డి దశాబ్దాల రాజకీయంలో అధికారంలో పదవులు చేపట్టింది చాలా తక్కువ. పార్టీ కార్యకర్త, పార్టీ నేతగానే ఎక్కువగా పని చేస్తూ వచ్చారు. తెలంగాణలో పార్టీ బలోపేతం వెనుక కిషన్ రెడ్డి వేసిన పునాదులే కీలకం. ఇప్పుడు ఆయనే తెలంగాణలో బీజేపీని అజేయశక్తిగా మారుస్తున్నారు. ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. బీజేపీదే విజయం అన్నంతగా తెచ్చారు. ఇప్పుడు బీజేపీ ఎదురుచూస్తోంది.. పోరాడుతోంది.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసమే. ఈ విజయం వెనుక కిషన్ రెడ్డి ముద్ర చాలా బలంగా కనిపిస్తుంది. అందులో సందేహం ఉండదు.భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించింది. ఉత్తర తెలంగాణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి చివరి వరకూ గట్టిగా పోరాడారు. కౌంటింగ్ ఉత్కంఠగా సాగింది. మొదట్లో అంజిరెడ్డి ముందంజలో ఉన్నారు. కొన్ని రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ ఓట్లు వచ్చాయి. మళ్లీ అంజిరెడ్డి ముందుకు వచ్చారు.బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కూడా బలమైన పోటీ ఇచ్చారు.

# తులసి దాస్ హనుమాన్ చాలీసాను హిందీ నుండి తెలుగులోకి అనువదించి గేయ రచయిత ఎమ్మెస్ రామారావు




తులసి దాస్ హనుమాన్ చాలీసాను హిందీ నుండి తెలుగులోకి అనువదించి గేయ రచయిత ఎమ్మెస్ రామారావు ఆయన పూర్తిపేరు మోపర్తి సీతారామారావు. ఈయనకు సుందర దాసు అనే బిరుదు ఉంది. ఈయన తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి నేపథ్య గాయకుడు. 1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తాహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా ఈ రేయి

**-నేడు అయన జయంతి**

నన్నొల్ల నేరవా రాజా అనే ఎంకి పాట పాడించాడు. గేయ రూపంలో ఈయన రచించి గానం చేసిన రామయణ భాగం సుందరకాండము ఎమ్మెస్ రామారావు సుందరకాండ గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఈ రెండూ ఈయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి.ఎమ్మెస్ రామారావు 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామంలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు మోపర్తి రంగయ్య మరియు మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు. ఈయన విద్యాభ్యాసము నిడుబ్రోలు ఉన్నత పాఠశాలలో మరియు గుంటూరు హిందూ కళాశాలలో జరిగింది. రామారావు గారికి 1942 లో లక్ష్మీ సామ్రాజ్యంతో వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె (వెంకట నరోజిని) మరియు ఇద్దరు కుమారులు (బాబూరావు, నాగేశ్వరరావు)ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం చదువుతున్న రోజుల్లో (1941 లో) అంతర్ కళాశాలల లలిత సంగీత పోటీలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. న్యాయనిర్ణేతల్లో ఒకరైన అడవి బాపిరాజు చలన చిత్ర రంగంలో ప్రవేశించమని ఆయనను చాలా ప్రోత్సహించారు. 1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా అనే ఎంకి పాట పాడించారు. ఆ చిత్రంలో నాయక పాత్ర ధరించిన సి.హెచ్. నారాయణరావుకు ఇది గాత్రదానం. తెలుగు చలన చిత్ర చరిత్రలో ఇది మొట్ట మొదటి నేపథ్య గానం. తరువాత ఈయన దీక్ష, ద్రోహి, మొదటిరాత్రి, పాండురంగ మహత్యం, నా యిల్లు, సీతారామ కల్యాణము, శ్రీరామాంజనేయ యుద్ధము మొదలైన సినిమాలలో పాడారు. 1944 నుంచి 64 వరకు తెలుగు చలన చిత్రాలలో నేపథ్య గాయకునిగా మద్రాసులో నివసించిన ఆయన 5 సంవత్సరాల పాటు కర్ణాటక శాస్త్రీయ సంగీతం నేర్చుకున్నారు. కొన్ని పాటలు రాసి నల్లపిల్ల, తాజ్ మహల్, హంపి, కనీసం, హిమాలయాలకు రాలేనయ్యా, మొదలైన గ్రామఫోన్ రికార్డులు ఇచ్చారు. నీరాజనం చిత్రంలో "ఈ విశాల ప్రశాంత ఏకాంత సౌధములో నిదురించు జహాపనా" పాటలో ఎమ్మెస్ గొంతు వినిపించింది.1963 సంవత్సరాంతంలో కొన్ని కారణాల వల్ల మద్రాసు వదిలి రాజమండ్రి చేరుకుని 1974వరకు అక్కడే నివసించారు. అక్కడ నవభారతి గురుకులంలో పది సంవత్సరాలు ఉద్యోగం చేసారు. 1970 లో పెద్ద కుమారుడు బాబూరావు భారతీయ వాయుసేన ఇండియన్ ఏర్ ఫోర్స్(ఎంఈ)లో పైలట్ ఆఫీసరుగా నియమితుడైనారు. 1971లో పాకిస్థానుతో జరిగిన యుద్ధ కాలంలో అతని ఆచూకీ తెలియ లేదు. తల్లి తండ్రులిద్దరూ భయం చెంది కుమారుని క్షేమం కోసం వాయు కుమారుడైన హనుమంతుని ఆరాధించడం మొదలు పెట్టారు. తర్వాత కొంత కాలానికి అబ్బాయి క్షేమంగా ఇల్లు చేరడంతో శ్రీ హనుమానుడే వారి ఇష్ట దైవమైనాడు. ఆయన హనుమాన్ చాలీసా, సుందరకాండ వ్రాయడానికి అదే ప్రేరణ.1972 నుండి 74 వరకు తులసీదాసు హనుమాన్ చాలీసాను హిందీ నుంచి తెలుగులోనికి అనువదించారు మరియు తన పేరుతో అవినాభావ సంబంధమేర్పడ్డ సుందరకాండ గేయరచన చేశాడు. 1975 నుంచి హైదరాబాదులోని చిక్కడపల్లిలో నివసించారు. రామారావుకు 1977 సంవత్సరంలో సుందరదాసు అనే బిరుదాన్ని ఇచ్చారు. ఈయన ఏప్రిల్ 20, 1992న హైదరాబాదులో సహజ కారణాల వల్ల మరణించాడు.

# మీనాక్షి మార్క్...



హైదరాబాద్, మార్చి 6, మీనాక్షి నటరాజన్ వచ్చిన తర్వాత తెలంగాణ కాంగ్రెస్ లో వేగంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పదవుల కోసం పోటీ పడుతున్న వారికి ట్విస్ట్ ఇచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ నియమితులయిన తర్వాత వరసగా జిల్లాల వారీగా సమీక్షలు చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో పదవుల కోసం ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. ఎమ్మెల్సీ పదవులు కావచ్చు. రాబోయే కాలంలో ఖాళీ కానున్న పదవుల విషయంలో ఆమె కీలక నిర్ణయం తీసుకున్నారు... ఇందుకోసం కాంగ్రెస్ లో ఉన్న నేతలను మూడు గ్రూపులుగా విభజించారు. 1. కాంగ్రెస్ లో చేరిన వారిని ఒక గ్రూపు. 2. ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారు ఒక గ్రూపు. 3. అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీలో జాయిన్ అయిన వారిని మరొక గ్రూపు. ఇలా మూడు గ్రూపులుగా విభజించి పార్టీ ఐడియాలజీని గౌరవించి వారిని అమలు చేసే వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మీనాక్షి నటరాజన్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ మూడు గ్రూపులుగా ఏర్పాటు చేయడానికి అవసరమైన బాధ్యతను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పై ఉంచినట్లు తెలిసింది.. కాంగ్రెస్ లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉండటంతో పాటు పార్టీ లైన్ ను ధిక్కరించడమే కాకుండా ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత వచ్చిన నేతలు పైరవీలు చేసుకుని పదవులు పొందేందుకు పెద్దయెత్తున లాబీయింగ్ చేస్తుండటంతో మీనాక్షి నటరాజన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పార్టీకి దీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న నేతలకు ఇక మంచి రోజులు వచ్చినట్లే. అదే సమయంలో అప్పటికప్పుడు వచ్చి పదవులు పొందాలని ప్రయత్నించే వారికి కూడా ఒక రకంగా మీనాక్షి నటరాజన్ షాకిచ్చినట్లే అనుకోవాలి. మొత్తం మీద తెలంగాణ కాంగ్రెస్ లో సమూల మార్పులకు మీనాక్షి నటరాజన్ శ్రీకారం చుట్టబోతున్నట్లే అనిపిస్తోంది. ఈ నిర్ణయం జంపింగ్ జంపాంగ్ లకు షాక్ తగిలినట్లే. పార్టీ పరంగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి కూడా ఆమె బాస్. నటరాజన్ పనితీరుపై ఎంత చెప్పుకున్నా తక్కువే. గతంలో తెలంగాణ ఏఐసిసి ఇన్ ఛార్జ్ ల ఎంట్రీ ఓ రేంజిలో ఉండేది.. ఢిల్లీ నుండి హైదరాబాద్ కు దాదాపు అందరూ ఎక్కితే ఫ్లైట్ ..దిగితే ఫ్లైట్.. కండువాలు క్యూ.. వందల్లో బొకేలు..,కాళ్లు మొక్కడం,బ్యాగులు మోయడం..ఇలా ఒకటేమిటి , ఏఐసిసి ఇన్చార్జ్ ప్రసన్నం కోసం కాంగ్రెస్ నేతల పాట్లు అన్నీ ఇన్నీ కావు.. కానీ మీనాక్షి నటరాజన్ మాత్రం వీటికి ఆమడ దూరం ఉంది. పొడద్తలు పడవు, బహుమతులు గిట్టవు. ఒక్కమాటలో చెప్పాలంటే అంచనాలకు అందని గొప్ప వ్యక్తిత్వమున్న అరుదైన రాజకీయ నాయకురాలు.బాధ్యతలు తీసుకున్న రోజే భుజానికి ఓ క్లాత్ బ్యాగ్ తగిలించుకుని , ట్రైన్ లో సాధారణ ప్రయాణికురాలిగా హైదరాబాద్ కు రైల్వే స్టేషన్ లో దిగిపోయారు మీనాక్షి.టిపిసిసి అధ్యక్షుడు సైతం ఆమె ఎంట్రీ చూసి అవ్వాక్కైయ్యారు. అంతేకాదు నా బ్యాగ్ ఎవరూ మోయొద్దు, మీ ఆత్మగౌరవం తగ్గించుకోవద్దు అన్న ఏకైక కాంగ్రెస్ నాయకురాలు .ఈ తరం రాజకీయాల్లో100కు 100శాతం స్వచ్ఛమైన మచ్చలేని నేత మీనాక్షి నాటరాజన్. చూడ్డానికి ఇంత సింపుల్ గా కనిపిస్తున్న..నటరాజన్ పొలిటికల్ ట్రాక్ రికార్డ్ చూస్తే మతిపోవాల్సిందే..మధ్య ప్రదేశ్ ఉజ్జయినీలోని బిర్లా గ్రామ్ నడ్డాలో పుట్టిన నటరాజన్.. ఔజఎ కార్యకర్తగా కాంగ్రెస్ లోకి ఎంట్రీ ఇచ్చి, ఔజఎ అధ్యక్షురాలు, మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస అధ్యక్షురాలు, బిజెపి బాహుబలి లక్ష్మీనారాయణ పాండేను ఓడించిన ఎంపీగా రికార్ట్.. ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడంలో కీలకపాత్ర పోషించడం వరకూ నటరాజ్ అంటే పనితోనే , పని మాత్రమే మాట్లడుతుంది.

# గులాబీ నుంచి ఎవరు

హైదరాబాద్, మార్చి 6, తెలంగాణ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ షురూ అయింది. మార్చి 29 నాటికి మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. వీరిలో మహమూద్ అలీ,ఎగ్గె మల్లేశం, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ స్థానాలను భర్తీ చేసేందుకు మార్చి 20వ తేదీన పోలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ రావటంతో... అధికార పార్టీనే కాదు ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా సిద్ధమవుతోంది.ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. సంఖ్యా బలం పరంగా చూస్తే... వారికే మెజార్టీ సీట్లు దక్కనున్నాయి. ఇక ప్రతిపక్ష స్థానంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు దక్కే అవకాశం ఉంది. రాష్ట్రంలో మొత్తం 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా? ఒక్క స్థానానికి 28 మంది సభ్యులను ప్రతిపాదికన తీసుకునే అవకాశం ఉంది. అయితే ఓటింగ్ లో పాల్గొనే వారి సంఖ్యను బటి ఇది మారవచ్చు. అయితే సంఖ్యా బలం ప్రకారం చూస్తే బీఆర్ఎస్ తరపున 38 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. అయితే వీరిలో 10 మంది పార్టీ మారారు. ప్రస్తుతం వీరి బలం 28గా ఉంది. వీరి సంఖ్య ప్రకారం.. వీరి ఖాతాలోకి ఒక ఎమ్మెల్సీ సీటు వచ్చే అవకాశం ఉంది. మరో సీటు కోసం అభ్యర్థిని నిలబెడుతుందా..? లేదా అనేది పార్టీ నిర్ణయించే అవకాశం ఉంది. దీనిపై త్వరలోనే క్లారిటీ రానుంది.బీఆర్ఎస్ ఖాతాలోకి తప్పకుండా ఒక్క ఎమ్మెల్సీ సీటు రానుంది. అయితే ఈ సీటు కోసం పలువురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు సామాజిక సమీకరణాలతో పాటు సీనియార్టీ, విధేయత వంటి అంశాలను తెరపైకి తీసుకువస్తున్నారు. ప్రస్తుతం రిటైర్ అవుతున్న మహ్మముద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి మరోసారి ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇటీవలనే సత్యవతి రాథోడ్ ను విప్ గా నియమించారు. అయితే మరోసారి తనకు అవకాశం పక్కా అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.వీరే కాకుండా బీఎస్పీ నుంచి చేరిన ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనటంతో పాటు ప్రభుత్వం పోరాడుతున్నారు.

# ఆగని మూగ జీవాల అక్రమ రవాణా

**- యదేచ్ఛగా కభేళాలలకు తరలింపు.**

**- వరుసగా పట్టుబడుతన్న వైనం**

**.- ఉక్కుపాదం మోపే దిశగా ములుగు జిల్లా పోలిసులు.**

ములుగు మార్చి 6, మూగ జీవాల అక్రమ రవాణా మళ్లీ మొదలైయింది. కొంత కాలం పోలీసుల విస్తృత తనిఖీలు, విస్తృత చర్యలతో మౌనం వహించిన మూగ జీవాల అక్రమ రవాణా దారులు అదును చూసి మళ్లీ మూగజీవాల అక్రమ రవాణా షురూ చేసారు. పోలీసులు వీరి అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపుతున్న అక్రమార్కులు మాత్రం మూగజీవాల రవాణాకు కొత్త మార్గాలను ఏర్పాటు చేసుకుంటూ పోలీసులకు సవాల్ గా నిలుస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా గడిచిన రెండు నెలల వ్యవదిలో పలుమార్లు మూగజీవాలను అక్రమంగా తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన ఘటనలు కనిపిస్తున్నాయి.చర్ల నుండి నూగూరు వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, తాడ్వాయి, గోవిందరావుపేట, ములుగు మండలాల మీదుగా హైదరాబాద్ లోని కభేళాలకు రోజు రాత్రి సమయంలో మూగ జీవాల అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది. మూగ జీవాలను రవాణా చేయడానికి అశోక్ లీ ల్యాండ్, బొలేరో, డీసీఎం, కంటైనర్, లారీ వంటి వాహనాలను వాడుతూ అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. అయితే మూగ జీవాలను అక్రమంగా తరలించే క్రమంలో చూసేవారికి అనుమానం రాకుండా అక్రమ రవాణా దారులు వాహనాలకు ప్రత్యేక మార్పులు చేసి చెక్‌పోస్టుల మీదుగా మూగజీవాలను ధర్జాగా కభేళాలకు తరలిస్తున్నారు.మూగ జీవాలను అక్రమంగా రవాణా చేసే అక్రమార్కులు రవాణా సమయంలో ఏస్కార్ట్‌గా ప్రైవైట్ వాహనాలను, ప్రైవైట్ వ్యక్తులను ఏర్పాటు చేసుకుని మూగజీవాల రవాణా కోనసాగిస్తున్నారు. ఇందులో భాగంగాగానే ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అయన అనుచరులు ఇద్దరు అక్రమ రవాణాను చెక్‌పోస్టులు దాటించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని సమాచారం. మూగ జీవాలను అక్రమంగా రవాణా చేసే సమయంలో ఈ ముగ్గురు వాహానాలకు కార్లలో ఏస్కార్ట్ గా వ్యవహరిస్తూ చెక్‌పోస్టులు దాటించినందుకు చిన్న వాహానాలకు 3000, పెద్ద వాహానాలకు 5000 వేలు చార్జ్ చేస్తూ మూగ జీవాల రవాణా దారుల నుండి వసూళ్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మూగజీవాలను నిబంధనలను ఉల్లాంఘిస్తూ అక్రమంగా తరలించే వారి తీరు మారడం లేదు.పోలీసులు పట్టుకుంటున్నారు అనే సమాచారం ఏస్కార్ట్‌ల ద్వారా తెలుసుకుంటున్న అక్రమార్కులు రూటు మార్చి మూగ జీవాలను తరలిస్తున్నారు. ఇందుకు ప్రధానంగా వీరు ఏంచుకున్న మార్గాలు. రామన్నగూడెం మీదుగా పప్కాపురం, పప్కాపురం మీదుగా గోగుపల్లి, శివాపురం,చిన్నబోయినపల్లి మీదుగా ములుగు జిల్లా కేంద్రాన్ని దాటిస్తున్నారు. మూగ జీవాలను అక్రమంగా కభేళాలకు తరలిస్తున్న వారిపై ములుగు జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపే దిశగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే గడిచిన రెండు నెలల వ్యవదిలో మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్న వాహానాలను, వ్యక్తులను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేసారు.ఫిబ్రవరి 4 వ తేదిన బోలేరో వాహానంలో నిబంధనలను ఉల్లాంఘింస్తూ మూగజీవాలను అక్రమంగా తరలిస్తుండగా ఏటూరునాగారం పోలిసులు పట్టుకుని కేసు నమోదు చేశారు.ఫిబ్రవరి 8 వ తేదిన మూగజీవాలను అక్రమంగా లారీలో తరలిస్తుండగా ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ స్వయంగా పట్టుకుని కేసు నమోదు చేశారు.మార్చి 2 వ తేదిన 2 డీసీఎం కంటైనర్‌లలో 65 పశువులను అక్రమంగా తరలిస్తుండగా ఏటూరునాగారం ఏస్పై తాజుద్దీన్ పట్టుకుని కేసు నమోదు చేశారు.మార్చి3 వ తేదిన బోలేరే వాహానంలో పశువులను అక్రమంగా తరస్తున్న వాహానాన్ని ఏటూరునాగారం ఏస్పై తాజుద్దీన్ పట్టుకుని కేసు నమోదు చేశారు.మార్చి 5 వ తేదీన 4 బొలెరో వాహానాలలో 42 పశువులను వెంకటాపురం సిఐ బండారి కుమార్ పట్టుకుని కేసు నమోదు చేశారు.

# కమలం అంటే పువ్వు కాదు... వైల్డ్ ఫైరేనా




**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు చేదు అనుభవం**

హైదరాబాద్, మార్చి 6, తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు చాలా విషయాలను చెబుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు స్పష్టమైన సిగ్నల్స్ అన్ని పార్టీలకు పంపించారు. ఇక్కడ మూడు స్థానాలకు ఎన్నికలు జరిగితే రెండింటిని బీజేపీ గెలుచుకుంది. ఇది అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి డేంజర్ బెల్స్ లాంటి ఫలితాలు. అందుకే కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా రేవంత్ రెడ్డి మేల్కోవాల్సిన టైం వచ్చిందని అంటున్నారు విశ్లేషకులు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు ప్రధానమైన గ్యారంటీలు ప్రజలకు ఇచ్చింది. వాటిని అమలు చేయడంలో తడబడుతోంది. అదే ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై స్పష్టంగా కనిపించింది. మహిళలకు ఉచిత బస్ హామీ ఒక్కటి తప్ప వేరే పథకాలు ఏవీ కూడా ప్రజలకు సరిగా అందడం లేదన్నది వినిపిస్తున్న మాట. అందుకే తాము ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నామని కాంగ్రెస్ నేతలే అంటున్నారు. వాటిని రూఢీ చేశాయని ఎమ్మెల్సీ ఎన్నికలు అనేది వారి అభిప్రాయం. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడానికి ఆపసోపాలు పడుతోంది. వచ్చిన రోజే మహిళలకు ఫ్రీ బస్ పథకాన్ని అమలు చేసింది. తర్వాత ఆరోగ్య శ్రీలో రోగాల సంఖ్యతోపాటు అందులో కవర్ అయ్యే సొమ్మును కూడా పెంచింది. అక్కడికి ఏడాది తర్వాత రైతు రుణమాఫీ అమలులోకి తీసుకొచ్చింది. ఇప్పుడు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మిగతా పథకాలు అమలుపరిచేందుకు ప్రయత్నాలు చేస్తోంది. భారీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఖాళీ ఖజానా చూసి నివ్వెరపోయిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఆర్థిక స్థితిగతులు తెలియకుండా హామీలు ఇవ్వడం ఏంటనే విమర్శ కూడా ఉండనే ఉంది. అందుకే ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల సంతృప్తికరంగా లేరని అంటున్నారు. అదే ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌లో స్పష్టమైంది. ప్రజల్లో ఉన్న కాస్త అసంతృప్తిని మరింతగా మండేలా ప్రతిపక్షాల ప్రచారం చేసిందని చెప్పాలి. ఓవైపు బీఆర్ఎస్, మరోవైపు బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. కాంగ్రెస్ డీఎన్ఏలో ఉన్న కుమ్ములాటలు ఇక్కడ కూడా సర్వసాధారణైపోయాయి. బయటకు అందకూ ఒక్కటిగా ఉన్నట్టే కనిపిస్తున్నప్పటికీ లుకలుకలు మాత్రం లోచెదలా పార్టీని, ప్రభుత్వాన్ని బలహీనపరుస్తున్నాయన్నది నిజం. ఎన్నికల తర్వాత పార్టీ బలోపేతానికి కానీ, ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను తిప్పి కొట్టే ప్రతి వ్యూహం కాంగ్రెస్‌కు లేకుండా పోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీకి ముగ్గురు ఇన్‌ఛార్జ్‌లు మారారు. కానీ పార్టీలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. ప్రత్యర్థులు దూసుకొస్తుంటే కాంగ్రెస్ నేతలు మాత్రం తమపై తాము కత్తులు దూసుకుంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోవడానికి ఇది కూడా ఓ కారణం. అన్నింటి కంటే ముఖ్యం మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసింది ఏదో తాయిళాలకు ఆశపడి వాళ్లు కాదు. అక్షరాస్యులు. అందరి కంటే ప్రభుత్వంపై వీరు పెట్టుకున్న ఆశలే ఎక్కువ. నిరుద్యోగ భృతి, ఉద్యోగ క్యాలెండర్ వంటి హామీలు పట్టభద్రులకు ఇచ్చింది కాంగ్రెస్, ఉపాధ్యాయులకు కూడా చాలా హమీలు ఇచ్చింది. ఏ హామీని కూడా నిలబెట్టుకోలేకపోయింది. ఇలాంటి చేదు ఫలితాలకు ఇవి కూడా మరో కారణం. అందుకే వీరు పంపించిన సిగ్నల్స్ కాంగ్రెస్ ప్రభుత్వానికి వేల్కొలుపు అంటూ విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ సర్కారు ఉన్నప్పుడు పట్టభద్రుల స్థానానికి ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. అప్పట్లో వైసీపీ అభ్యర్థి ఓడిపోయారు. ఆ స్థానంలో టీడీపీ అభ్యర్థి విజయం సాధించారు. దీనిపై అప్పటి అధికార పార్టీ నేతలు మాట్లాడుతూ.... వాళ్లు తమ ఓటర్లు కారని అందుకే ఓడిపోయామన్నారు. తమ ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన వాళ్లు మాత్రమే వేరే ఉన్నారని వాళ్లే వచ్చే ఎన్నికల్లో తమకు ఓట్లు వేస్తారని భ్రమ పడ్డారు. కానీ డిగ్రీ చేసిన వాళ్లు మరికొందర్ని ఇన్‌ఫ్లూయెన్స్ చేస్తారని, వారి ఫ్యామిలీ మెంబర్స్ కూడా పథకాలు అందుకున్న వాళ్లే అన్న సంగతి మర్చిపోయారు. ఇప్పటి వరకు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్ రెడ్డి ఏం చెబితే అది జరిగింది. మొత్తం తానే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. ఇప్పుడు ఈ ఓటమి ఆయన అధికారాలకు కత్తెర వేసే ఛాన్స్ లేకపోలేదనే వాదన ఉంది. ఆయనకు బయట శత్రువులు కంటే లోపల అంటే పార్టీలో ఉన్న ప్రత్యర్థులే ఎక్కువగా ఉన్నారు. అది ఆయన కేరీర్‌ను ప్రమాదంలోకి నెట్టేస్తుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రేవంత్‌పై అధిష్ఠానానికి నమ్మకాలు సన్నగిల్లుతున్నాయనే ప్రచారం నడుస్తోంది. అపాయింట్‌మెంట్‌లు కూడా దొరకడం లేదనే మాటలు కూడా వినిపించాయి. తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను విశ్లేషించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తప్పులు జరగడం సహజమని వాటిని తెలుసుకొని సరి చేసుకొని ముందడుగు వేయడమే అసలైన నాయకత్వ పటిమకు నిదర్శనమని అంటున్నారు

# క్యూ ఆర్ కోడ్ తో నీలం కార్డులు

హైదరాబాద్, మార్చి 6,తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీపై అప్డేట్ ఇచ్చింది. ఉగాది నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అలాగే కొత్త రేషన్ కార్డు నమూనాను సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఖరారు చేశారు. లేత నీలి రంగులో కొత్త రేషన్ కార్డును తయారుచేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రేషన్ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండే విధంగా రేషన్ కార్డు నమూనాను ఖరారు చేశారు. రేషన్ కార్డుపై క్యూఆర్ కోడ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు.ఇప్పటికే రేషన్ కార్డులు పొందిన వారికి కూడా కొత్త కార్డులు అందించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 80 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీరందరికీ కొత్త నమూనా రేషన్ కార్డులు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన వారు కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. దీంతో ప్రజలు మీ సేవా కేంద్రాలకు క్యూకట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో...కొత్త రేషన్ కార్డులు పొందేందుకు భారీగా దరఖాస్తు చేసుకుంటున్నారుఈ ఏడాది మార్చి 30న ఉగాది పండుగ నిర్వహించుకోనున్నాం. ఆ రోజున కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు.కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. ప్రజావాణి, గ్రామసభలు, మీసేవ కేంద్రాల ద్వారా కొత్తగా రేషన్ కార్డు కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఇప్పటి వరకు 13 లక్షల వరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెబుతున్నారు. కుటుంబ సభ్యుల పేర్లు, అడ్రస్ మార్పునకు సుమారు 24 లక్షల దరఖాస్తులు వచ్చినట్టుగా అధికారులు వెల్లడించారు.

## వివేకా హత్య కేసు..మరో సాక్షి మృతి

కడప, మార్చి 6, వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో ప్రధాన సాక్షి చనిపోయారు. వివేకా ఇంటి వాచ్‌మెన్ రంగన్నఅనారోగ్యంతో బాధపడుతూ కడప రిమ్స్ ఆస్పత్రిలో చనిపోయారు. వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు రంగన్న ఇంటి వాచ్ మెన్ గా ఉన్నారు. ఈ కేసులో పలుమార్లు రంగన్నను సీబీఐ అధికారులు ప్రశ్నించి స్టేట్ మెంట్ నమోదు చేశారు. వివేకా ఇంటి వాచ్ మెన్ రంగన్నను మొదట ఎవరూ పట్టించుకోలేదు కానీ..సీబీఐకి ఆయన ఇచ్చిన వాంగ్మూలం మాత్రం సంచలనం సృష్టించింది. ఎర్రగంగిరెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి కలిసి వివేకను హత్య చేశారని 164 స్టేట్‌మెంట్‌లో రంగన్న చెప్పారు. ఏ 1 నింది?తుడు దస్తగిరి అప్రూవర్‌గా మారాడు. ఇదే కేసులో నిందితుడుగా ఉన్న కల్లూరు గంగాధర రెడ్డి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. శ్రీనివాసరెడ్డి మరో అనుమానితు? కూడా అనుమానాస్పదంగా చనిపోయారు. మృతదేహానికి కుట్లు వేసిన..వేయించిన వైద్యులు ఈసీ గంగిరెడ్డి, వైఎస్ అభిషేక్ రెడ్డి కూడా చనిపోయారు. ఇప్పుడు రంగన్న కూడా చనిపోవడంతో సాక్షులంతా వరుసగా చనిపోతున్నారన్న అభిప్రాయం ఏర్పడుతోంది. వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి కావడం వల్ల ఆయనకు 1+1 భద్రత కల్పించారు. కీలక సాక్షులంతా చనిపోతున్నా..కేసుల్లో మాత్రం అడుగు ముందుకు పడటం లేదని ఆరు నెలల్లో కేసు విచారణ పూర్తి చేయాలని వైఎస్ సునీత ఇటీవల తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. సునీత దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ కేసు సీబీఐ కోర్టుకు బదిలీ అయి రెండేళ్లయినా విచారణ ప్రారంభంకాలేదని . అందువల్ల 6 నెలల్లో విచారణ పూర్తయ్యేలా ఆదేశాలివ్వాలంటూ సునీతారెడ్డి పిటిషన్లో కోరారు. ఈ కేసు విచారణ జరగకుండా నిందితులు ప్రయత్నిస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది ఎస్.గౌతం వాదనలు వినిపించారు. ప్రస్తుతం ఇంకా కోర్టు నుంచి కాగితాలు తీసుకునే దశలోనే ఉన్నారని సునీత వాదిస్తున్నారు. దాదాపు 13 లక్షల ఫైళ్లు ఉండగా అందులో 13,000లు కూడా తెరవలేదన్నారు. ఇంత ఆలస్యంగా ఉంటే కేసు విచారణ ఏళ్లు పడుతుందన్నారు. ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధుల కేసులపై ప్రత్యేక విచారణ చేపట్టేలా చూడాలంటూ సుప్రీంకోర్టు అన్ని హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసింది ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం ప్రజాప్రతినిధుల కేసుల పురోగతిని పర్యవేక్షిస్తోందని ఈ పిటిషన్ కూడా ప్రత్యేక ధర్మాసనం ముందుంచాలని రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు. త్వరలో ఈ పిటిషన్ విచారణకు రానుంది. 2019 ఎన్నికలకు ముందు పులివెందులలోని తన నివాసంలోనే వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. మొదట ఆయనకు గుండెపోటు వచ్చిందని... రక్తపు వాంతులు చేసుకున్నారని ప్రచారం చేశారు. అయితే ఆయనను చాలా దారుణంగా నరికి చంపారని ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. దాంతో తర్వాత హత్యకేసుగా మారింది. ఈ వ్యవహారంలో ఇప్పటికీ విచారణ పూర్తి కాకపోవడం .. నిందితులు ఇంకా ధైర్యంగా బయట తిరుగుతూండటం రాష్ట్రంలో చర్చనీయాంశమవుతోంది.

## రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార

కడప, మార్చి 6, రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులకు కందిపప్పు పంపిణీ చేయడంలేదు. కేవలం బియ్యం, పంచదారతోనే సరిపెడుతున్నారని రేషన్ కార్డుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల కందిపప్పు పంపిణీలో కోత విధిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గత మూడు, నాలుగు నెలల నుండి ఇదే తీరు ఉందంటున్నారు. కందిపప్పు ఇచ్చినా అరకొరగానే కొంత మందికే అందుతుందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ రేషన్ కార్డులకు ప్రతినెలా రేషన్ సరుకులు అందిస్తున్నారు. బియ్యం, పంచదార, కందిపప్పు పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆచరణలో మాత్రం పంపిణీ జరగటం లేదు. ఈనెల కూడా బియ్యం, పంచదార మాత్రమే పంపిణీ చేస్తున్నారు. కందిపప్పు లేదని, అడగొద్దని రేషన్ డీలర్లు చెబుతున్నారు.గత మూడు, నెలల నుంచి ఇదే తంతు, ఈనెల కూడా కందిపప్పు పంపిణీ లేదని రేషన్ కార్డుదారులు అసంతృప్తితో ఉన్నారు. కందిపప్పు ఇస్తారేమోనని ప్రతి నెలా ఎదురు చూస్తున్నామని అంటున్నారు. ప్రభుత్వం బియ్యం, పంచదార, కందిపప్పు ఇస్తామని చెప్పినప్పటికీ, కేవలం బియ్యం, పంచదారే అందుతుందని వినియోగదారులు అంటున్నారు. కందిపప్పు తీసుకుని కొన్ని నెలలు అవుతోందని, ప్రతినెలా అడిగినప్పుడు కందిపప్పు లేదని సమాధానం వస్తోందని వినియోగదారులు చెబుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి బియ్యం, పంచదార మాత్రమే తమకు వచ్చిందని, వాటినే రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నామని సివిల్ సప్లై అధికారులు చెబుతున్నారు.రేషన్ కార్డు దారులకు కందిపప్పును రూ.67కు అందించేవారు. బహిరంగ మార్కెట్లో కేజీ కందిపప్పు ధర రూ.167 నుంచి రూ.180 వరకు ఉంటుంది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసుకోలేకపోతున్నారు.ఏపీలో 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో 90 లక్షల కార్డులు జాతీయ ఆహార భద్రత చట్టం కింద కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 17,941 అంత్యోదయ అన్న యోజన కార్డుదారులు, మరో 1,36,420 పీహెచ్‌హెచ్ కార్డుదారులు గత ఆరు నెలలుగా రేషన్ తీసుకోవడం లేదు. ఈ కార్డులను తొలగిస్తే రూ.90 కోట్ల వరకు ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా దాదాపు 1.60 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేసే వెసులుబాటు ఉంటుందని నిర్ణయించారు.ఇప్పటికే రాష్ట్రంలో 3.30 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో కొత్త రేషన్ కార్డుల కోసం 30,611 దరఖాస్తులు, కార్డుల స్ప్లిట్ (విభజన) కోసం 46,918 దరఖాస్తులు, కుటుంబ సభ్యుల యాడింగ్ (కార్డులో చేర్చడం) కోసం 2,13,007 దరఖాస్తులు, తొలగింపు కోసం 36,588 దరఖాస్తులు, అడ్రస్ మార్పు కోసం 8,263 దరఖాస్తులు, సరెండర్ కోసం 685 దరఖాస్తులు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.



# అధికారుల మధ్య సమన్వయ లోపం..

విశాఖపట్టణం, మార్చి 6, విశాఖపట్నంలో అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు కోసం వైసీపీ హయంలో భూమిని కేటాయించినా వాటిని అప్పగించ పోవడం చర్చనీయాంశంగా మారింది. విశాఖలో రూ.700కోట్ల ఖరీదు చేసే భూముల్ని అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు చేయడం కోసం వైసీపీ ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరను చెల్లించినా భూములను వారికి అప్పగించ లేదు. ఈ క్రమంలో భూకేటాయింపుతో పాటు పలు అంశాలతో మరో ఫైల్ సిద్ధం చేసి సర్క్యులేషన్‌లో పెట్టడం చర్చనీయాంశంగా మారింది.వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో విశాఖపట్నంలో బెంగుళూరుకు చెందిన ఇంటర్నేషనల్ స్కూల్‌కు మధురవాడ ప్రాంతంలో భూ కేటాయింపులు జరిగాయి. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది నెలల ముందు 2023 డిసెంబర్ 22న భూ యాజమాన్య హక్కులను బదలాయిస్తూ ఏపీ రెవిన్యూ శాఖ జీవో నంబర్ 606 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.గతంలోనే ఈ భూముల్ని విక్రయించాలని భావించినా పలు కారణాలతో ప్రభుత్వం వెనకడుగు వేసింది. అప్పటికే విశాఖలో భూములను అధికార పార్టీ నేతలు కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు, ప్రభుత్వ భూముల్ని కారుచౌకగా విక్రయిస్తున్నారంటూ కోర్టు కేసులు నమోదు కావడంతో నాటి ప్రభుత్వం వెనకడుగు వేసింది. ప్రభుత్వ భూముల కేటాయింపుకు సంబంధించిన విధివిధానాలకు అనుగుణంగా భూముల కేటాయింపు వ్యవహారం సాగింది. ప్రభుత్వ భూమిని విక్రయిస్తే రాజకీయంగా ఇబ్బంది అవుతుందని భావించి పాఠశాల ఏర్పాటుకు నిర్వాహకులకు యాజమాన్య హక్కుల్ని షరతులపై బదలాయించారు.వైసీపీ ప్రభుత్వ హయంలో విశాఖపట్నంను రాజధాని చేయాలని చివరి వరకు ప్రయత్నాలు జరిగాయి. రాజధాని నిర్మాణంపై వివాదాలు తలెత్తడం, న్యాయస్థానాల్లో తలెత్తిన అభ్యంతరాలు నేపథ్యంలో రాజధాని తరలింపు సాధ్యపడలేదు. విశాఖకు అన్ని హంగులు ఉండాలనే లక్ష్యంతో బెంగుళూరుకు చెందిన ప్రముఖ విద్యా సంస్థకు భూ కేటాయింపులు చేశారు. విశాఖపట్నం నగరాన్ని రాజధాని చేయాలనే లక్ష్యంలో భాగంగా ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో భూ కేటాయింపులు జరిగాయి.విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ప్రతిపాదనల మేరకు విశాఖపట్నం రూరల్ మండలంలోని మధురవాడ గ్రామంలోని సర్వే నంబర్ 427/1లో ఉన్న 11.25 ఎకరాల భూమిని బెంగుళూరుకు చెందిన ఇంటర్నేషనల్ స్కూల్‌కు చదరపు గజం రూ.65వేల చొప్పున కేటాయించాలని ప్రతిపాదించారు. 2012లో రెవిన్యూ శాఖ భూ కేటాయింపులపై ఖరారు చేసిన విధివిధానాల ఆధారంగా కలెక్టర్ ఈ ప్రతిపాదన చేశారు. జిల్లా కలెక్టర్ ప్రతిపాదన సమర్పించే సమయానికి ఆ ప్రాంతంలో భూమి మార్కెట్

### ముందుకు సాగని పనులు

ధర ఎకరా రూ. 31.46కోట్లు ఉంది.విశాఖపట్నం జిల్లా కలెక్టర్ చేసిన ప్రతిపాదనలపై 2023 డిసెంబర్ 6న ఏపీ ల్యాండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ సమావేశంలో చర్చించారు. కలెక్టర్ ప్రతిపాదనల మేరకు మధురవాడలో ప్రభుత్వ భూముల యాజమాన్య హక్కుల బదలాయింపుకు షరతులతో కూడిన అమోదం లభించింది.ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ పేరిట విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు సదరు భూమిని కేటాయించేందుకు కమిటీ అమోదం తెలిపింది. కమిటీ అమోదం తెలిపే సమయానికి మధురవాడలో ఉన్న భూమి ఖరీదు రూ.707కోట్లు ఉంటుందని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ప్రభుత్వ భూమి కేటాయింపుకు బదులుగా విద్యాహక్కు చట్టంలో భాగంగా 25శాతం సీట్లను విద్యా హక్కు చట్టం కింద కేటాయించడంతో పాటు మరో 25శాతం స్థానికులకు కేటాయించాలని పేర్కొన్నారు. దీంతో పాటు 2012 నాటి జీవో నంబర్ 571కు అనుగుణంగా విధివిధానాలను అమలు చేయాలని పేర్కొన్నారు.ఆ తర్వాత జరిగిన ఉన్నత స్థాయి సమీక్షల్లో మధురవాడలో ఉన్న భూమిని రూ.11.25కోట్లకు ఇంటర్నేషనల్ స్కూల్‌కు ప్రభుత్వం కేటాయించింది. రూ.31.46 కోట్ల ఖరీదు చేసే ఎకరం భూమి ధరను రూ. కోటి 25లక్షలకు తగ్గించారు.దీంతో పాటు స్థానికులకు 25శాతం సీట్లు, 25శాతం విద్యా హక్కు చట్టం కోటా అమలు చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వం స్కూల్ ఏర్పాటు కోసం కేటాయించిన భూమిని ప్రభుత్వ అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించడం, లీజుకు ఇవ్వడం, అద్దెకు ఇవ్వడం చేయకూడదని పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయించిన భూమిలో సహజమైన నీటి ప్రవాహాలు ఉంటే వాటికి నష్టం లేకుండా చూడాలని, కేవలం విద్యా సంస్థ ఏర్పాటుకే పరిమితం కావాలని స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘించినా, కేటాయింపు మేరకు భూమిని వినియోగించక పోయినా జిల్లా కలెక్టర్‌కు భూమి కేటాయింపు రద్దు చేసే అధికారం ఉంటుందని, ప్రభుత్వ భూమిలో ఉన్న రోడ్లను కొనసాగించాలని పేర్కొన్నారు. 11ఎకరాల భూమిలో ఉన్న చెరువులు, కుంటలపై యాజమాన్య హక్కులు సంక్రమించవని, వాటిపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని స్పష్టం చేశారు. భూ కేటాయింపులు జరిగినా ఆ స్థలంలో స్కూల్ ఏర్పాటు చేయలేదు.భూ కేటాయింపులు జరిగిన ఆర్నెల్లలోనే ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం చేసిన భూ బదలాయింపులో షరతులు ఇబ్బందికరంగా ఉండటంతో సదరు భూమిని కొనుగోలు చేయాలని విద్యా సంస్థ భావించింది. దీంతో వైసీపీ ప్రభుత్వం ఇంటర్నేషనల్ స్కూల్‌కు కేటాయించిన భూముల్నివారికి అప్పగించేందుకు తాజాగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ఫైల్ ప్రస్తుతం వివిధ శాఖల మధ్య నడుస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ భూములను విక్రయించడంపై టీడీపీ పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించింది. భూముల బదలాయింపు వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్లు దాఖలవడంతో గత ప్రభుత్వం షరతులతో కూడిన యాజమాన్య హక్కుల బదలాయింపు మాత్రమే చేపట్టింది.మరోవైపు విశాఖపట్నం మధురవాడలో ఏపీ ప్రభుత్వం కేటాయించిన భూములకు ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఇప్పటికే చెల్లించడంతో ఆ భూములు వారికి అప్పగించాలని మాత్రమే స్కూల్ యాజమాన్యం కోరిందని, ఆ మేరకు ఫైల్ పెట్టినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పాటు ఇతర మినహాయింపులు తాము కోరలేదని ఇంటర్నేషనల్ స్కూల్ వర్గాలు తెలిపాయి. ఏపీలో అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు కోసం 2017 నుంచి ప్రతిపాదనలు నడుస్తున్నాయని 2023లో భూ కేటాయింపు జరిగిందని తెలిపారు. మరోవైపు మధురవాడ భూముల వ్యవహారంపై రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా వివరణ కోరినా ఆయన స్పందించలేదు.

# కలిసి పని చేశారు...

### ఊహించనంత మెజార్టీలు సాధించారు

విజయవాడ, మార్చి 6, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమికి ఎదురనేది కనిపించడం లేదు. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన టీడీపీ అభ్యర్థులు ఊహించనంత మెజార్టీ సాధించారు. ఎవరూ కనీస పోటీ ఇవ్వలేకపోయారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా టీడీపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి వీర రాఘవులుపై రాజశేఖరం పేరాబత్తుల గెలుపొందారు. మొత్తంగా 77,461 ఓట్ల మెజారిటీ తో ఘనవిజయం సాధించారు. తొలి ప్రాధాన్యత ఓట్లలోనే ఆయన విజయం సాధించారు. ఏడు రౌండ్‌లు పూర్తయ్యేసరికి మొత్తంగా 1,12,331 ఓట్లను పేరాబత్తుల రాజశేఖరం సాధించారు. తన ప్రత్యర్థి దిడ్ల వీర రాఘవులుకు 41,268 ఓట్లు పోలయ్యాయి. దీంతో కూటమి అభ్యర్థి 71,063 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఏడు రౌండ్లు పూర్తయ్యే సరికి 1,96,000 ఓట్ల కౌంటింగ్ పూర్తయింది. వాటిలో చెల్లిన ఓట్లు 1,78,422 ఉన్నాయి. చెల్లనివి 17,578 ఓట్లున్నాయి. దాదాపు 22,000 ఓట్లు లెక్కించాల్సి ఉంది. అయినప్పటికీ విజయానికి కావాల్సిన 51 శాతం లభించడంతో విజేతగా ప్రకటించారు. కృష్ణా-గుంటూరు, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజా భారీ మెజారిటీతో విజయం సాధించారు. ప్రత్యర్థి లక్ష్మణరావుపై 82, 319 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మొత్తం పోలైన ఓట్లు 2 లక్షల 41 వేలు 544... చెల్లని ఓట్లు 26, 676.. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు 1,45, 057 ఓట్లు రాగా.. ప్రత్యర్థి పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకు 62,737 ఓట్లు వచ్చాయి. 82,319 ఓట్ల మెజారిటీతో ఆలపాటి రాజా విజయం సాధించారు. వైసీపీ బరిలో నిలబడలేదు కానీ టీడీపీ అభ్యర్థుల్ని ఓడించడానికి ఇతరులకు మద్దతిచ్చింది. బహిరంగంగా పిలుపునివ్వకపోయినా ఆ పార్టీ క్యాడర్ లక్ష్మణరావు, వీర రాఘవుల కోసం పని చేశారని రాజకీయవర్గాలు చెబుతున్నారు. కూటమి తిరుగులేని విజయం సాధించడం వెనుక.. కలసి ఉంటే కలదు విజయం అన్న కాన్సెప్ట్ ఉందని అంటున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి చీలిపోయింది. రఘువర్మకు టీడీపీ, జనసేన సపోర్టు చేశాయి. కానీ బీజేపీ మాత్రం గాదె శ్రీనివాసులనాయుడుకు సపోర్టు చేసింది. ఇక్కడ బీజేపీ మద్దతుతో పీఆర్టీయూ అభ్యర్థి గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు తిరుగులేని విజయాన్ని సాధించాయి. ఏ నియోజకవర్గంలో అయినా మినిమం యాభై వేలు అన్నట్లుగా మెజార్టీలు సాధించారు. ఇప్పుడు హోరాహోరీగా సాగుతాయని అనుకున్న ఎన్నికల్లోనూ.. ఏకపక్ష విజయాలు లభించడంతో ఇక కూటమి పార్టీలు అలాగే ఉంటే.. ఇతర పార్టీలకు స్పేస్ ఉండదన్న అభిప్రాయం వినిపిస్తోంది. వైసీపీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం మంచిదయిందని లేకపోతే.. అత్యల్పంగా వచ్చే ఓట్లతో మరింత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొనేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఉద్యోగులకు మరో బంపర్ ఆఫర్

గుంటూరు, మార్చి 6, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి అనేక హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. మహిళల, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు ఇలా అన్ని వర్గాల వారికి చంద్రబాబు హామీలు ప్రకటించారు. ఇక టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఉద్యోగుల సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అదనంగా 5 క్యాజువల్ లీవులు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం.మరోవైపు వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇప్పటివరకు పరిమిత క్యాజువల్ లీవ్స్ మాత్రమే అందుబాటులో ఉండేవి. దీంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ నేపథ్యంలో తమకు క్యాజువల్ లీవ్స్ పెంచాలంటూ వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల విజ్ఞప్తిని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. అదనంగా వారికి ఐదు క్యాజువల్ సెలవులు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిసింది.ఇక ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పరిమిత సంఖ్యలో క్యాజువల్ లీవ్స్ ఉండటంతో ఇంతకాలం అనేక ఇబ్బందులు పడ్డామని.. ఇప్పుడు అదనంగా ఐదు రోజులు క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలనే నిర్ణయంతో తమకు ఎంతో ఉపశమనం కలుగుతుందంటున్నారు. ఈ నిర్ణయం ఉద్యోగుల వృత్తి నిబద్ధతను పెంచుతుందంటన్నారు. ఈ కొత్త పాలసీ గురించి ప్రభుత్వం వీలైనంత త్వరగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నారు. ఈ నిర్ణయం ద్వారా అనేక మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని, వారి పనితీరు మెరుగుపడుతుందని అభిప్రాయపడుతున్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# 4 సీట్లకు 10 మంది...

విజయవాడ, మార్చి 6, ఏపీలో ఎమ్మెల్యే కోటాలో ఐదు స్థానాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఇందులో ఒక స్థానం నుంచి నాగబాబు పోటీ చేస్తారని.. ఆయనకు మంత్రి పదవి ఖాయమని జోరుగా ప్రచారం జరిగింది. గతంలో చంద్రబాబు, పవన్ ఈ విషయాన్ని అధికారికంగా కన్ఫార్మ్ చేశారు కూడా.రెండు రోజులుగా నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వట్లేదని, దాని బదులు కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇస్తారని కొందరు.. రాజ్యసభ ఎంపీగా పంపిస్తారని మరికొందరు ప్రచారం మొదలుపెట్టారు. ఇంకొందరు అయితే.. ఈసారి నాగబాబుకు ఎలాంటి అవకాశమే లేదని ఎత్తుకున్నారు. దీంతో జనసేనలో కంగారు కనిపించింది. కట్ చేస్తే ఈ ప్రచారానికి.. ఒక్క స్టేట్‌మెంట్‌తో పవన్ ఫుల్ స్టాప్ పెట్టేశారు. నాగబాబును అధికారికంగా జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారు.రెండురోజులుగా నాగబాబుపై రకరకాల కథనాలు వినిపించాయ్. నాగబాబుకు ఈసారి కూడా మొండిచేయే అనే ప్రచారం కూడా తెరమీదకు వచ్చింది. జనసేన స్టేట్‌మెంట్‌తో అన్ని రకాల ఊహాగానాలకు చెక్ పడింది. నాగబాబుకు లైన్ క్లియర్ అయింది. నిజానికి నాగబాబు గత సార్వత్రిక ఎన్నికల్లోనే అనకాపల్లి పార్లమెంటు నుంచి పోటీ చేయాలనుకున్నారు.అయితే చివరి నిమిషంలో ఆ స్థానాన్ని బీజేపీ తీసుకుంది. సీఎం రమేశ్ కు కేటాయించింది. దీంతో నాగబాబును రాజ్యసభకు పంపిస్తారని భావించారు. అయితే అదీ కుదరలేదు. నాగబాబును ఎమ్మెల్సీగా చేసి.. కేబినెట్ లోకి తీసుకుంటామని రాజ్యసభ ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ప్రకటించారు. ఇప్పుడు జరగబోయేది అదే.నాగబాబు ఎమ్మెల్సీగా ఎన్నుకున్న తర్వాత.. మంత్రివర్గంలో ఆయనకు చోటు కల్పించబోతున్నారని తెలుస్తోంది. ఐతే ఆయనకు ఏ శాఖ కేటాయిస్తారనేది హాట్‌టాపిక్ అవుతోంది. ఉగాది పండుగలోపు నాగబాబు.. కేబినెట్‌లోకి అడుగు పెడతారంటూ ప్రచారం జరుగుతోంది.ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడు పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 10 వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం ఉంది.అసెంబ్లీలో ప్రస్తుతం ఉన్న బలాబలాలను చూస్తే.. ఐదు స్థానాలు కూటమి పార్టీలు గెలుచుకోవడం ఖాయం. జనసేనకు ఒక స్థానం కేటాయించగా.. మిగిలిన నాలుగు స్థానాల్లో ఎవరు అనేది కూడా ఇప్పుడు హాట్‌టాపిక్ అవుతోంది.

కూటమి పార్టీల్లో ఎమ్మెల్సీ సీట్లను ఆశిస్తున్న వాళ్ల సంఖ్య భారీగానే కనిపిస్తోంది. దీంతో ఈ స్థానాల్లో ఎవరికి అవకాశం దక్కబోతోంది. టీడీపీ ఖాతాలోనే నాలుగు చేరతాయా లేదంటే.. బీజేపీ ట్విస్ట్ ఇస్తుందా అనే ప్రచారం కూడా నడుస్తోంది.పిఠాపురంలో పవన్‌కు సీటు త్యాగం చేసిన వర్మ, మైలవరంలో వసంత కృష్ణప్రసాద్ కోసం పక్కకు జరిగిన దేవినేనితో పాటు.. రాయలసీమ నుంచి కీలక నేతలు.. సిట్టింగ్ ఎమ్మెల్సీలు కూడా ఈసారి రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. 4 సీట్లకు టీడీపీలో 10 రెట్ల పోటీ కనిపిస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఇలాంటి టైమ్‌లో ఆ నాలుగు స్థానాల్లో.. ఒకటి బీజేపీ కూడా ఆశిస్తుందనే ప్రచారం జరుగుతోంది.గతంలో రాజ్యసభ ఎంపీల వ్యవహారంలో.. రెండు టీడీపీ ఖాతాలో చేరగా.. ఒకటి బీజేపీ తీసుకుంది. ఐతే ఇప్పుడు ఎమ్మెల్సీ స్థానాల విషయంలోనూ కమలం పార్టీ పట్టు పడుతోంది నిజమే అయితే.. టీడీపీకి మిగిలేవి మూడు స్థానాలు మాత్రమే. దీంతో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ వ్యవహారం ఏపీ రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారి తీసే అవకాశాలు ఉన్నాయ్.కోటా ఎమ్మెల్సీ సీట్ల వ్యవహారం ఇంట్రస్టింగ్‌గా మారిన వేళ.. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. కేంద్రం పెద్దలతో ఎమ్మెల్సీ స్థానాల వ్యవహారం చర్చకు వచ్చే చాన్స్ ఉందా.. అదే జరిగితే టీడీపీలో ఆశలు పెట్టుకున్న వాళ్ల పరిస్థితి ఏంటన్నది హాట్‌టాపిక్ అవుతోంది.


# డయాబెటిస్ రోగులకు వరం.. రోజూ నాలుగు ఈ ఆకులు తింటే అద్భుత ప్రయోజనం!



భారతీయ వంటకాలలో కరివేపాకుది ఒక ప్రత్యేక స్థానం. దీనిని సువాసన కోసం, రుచి కోసం విరివిగా వాడుతుంటారు. అయితే, కరివేపాకు కేవలం రుచి, సువాసనకే పరిమితం కాదు, ఇందులో బోలెడన్ని ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా, డయాబెటిస్ (మధుమేహం) రోగులకు ఇది ఒక వరమని చెప్పవచ్చు. డయాబెటిస్ అంటే ఏమిటి? డయాబెటిస్ అనేది ఒక దీర్ఘకాలిక వ్యాధి. మన శరీరం ఆహారాన్ని శక్తిగా మార్చే ప్రక్రియలో లోపం ఏర్పడినప్పుడు ఇది వస్తుంది. మనం తిన్న ఆహారంలోని గ్లూకోజ్ ను శక్తిగా మార్చడానికి ఇన్సులిన్ అనే హార్మోన్ అవసరం. డయాబెటిస్ ఉన్నవారిలో, శరీరం తగినంత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేయకపోవడం లేదా ఉత్పత్తి చేసిన ఇన్సులిన్ ను సరిగా ఉపయోగించుకోలేకపోవడం జరుగుతుంది. దీనివల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరిగిపోతాయి. కరివేపాకు ఎలా సహాయపడుతుంది? కరివేపాకులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు కూడా ఉన్నాయి. ఇవి మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. దీనిలో ఉండే కొన్ని ప్రత్యేక గుణాలు డయాబెటిస్ రోగులకు ఎంతో మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: కరివేపాకులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చేస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. అంతేకాకుండా, కరివేపాకు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది: శరీర కణాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించకపోవడాన్ని 'ఇన్సులిన్ రెసిస్టెన్స్' అంటారు. కరివేపాకు ఈ ఇన్సులిన్ రెసిస్టెన్స్ ను తగ్గించి, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. దీనివల్ల శరీరం ఇన్సులిన్ ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. 5 యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షిస్తాయి. డయాబెటిస్ రోగులలో ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం ఎక్కువగా ఉంటుంది, కాబట్టి కరివేపాకు వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: డయాబెటిస్ తరచుగా జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కరివేపాకు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది: కరివేపాకు చెడు కొలెస్ట్రాల్ (ఒఆఒ) స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, డయాబెటిస్ రోగులకు ఇది చాలా ముఖ్యం. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: కరివేపాకులోని ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, తద్వారా అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది, ఇది డయాబెటిస్ నిర్వహణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కరివేపాకును ఎలా ఉపయోగించాలి? కరివేపాకును ఆహారంలో అనేక రకాలుగా ఉపయోగించవచ్చు ప్రతిరోజూ ఉదయం కొన్ని పచ్చి కరివేపాకు ఆకులను నమిలి తినవచ్చు. కరివేపాకు ఆకులను ఎండబెట్టి పొడి చేసి, కూరల్లో, చట్నీల్లో, పప్పుల్లో వేసుకోవచ్చు. కొన్ని కరివేపాకు ఆకులను నీటిలో మరిగించి, వడకట్టి టీ లాగా తాగవచ్చు. కరివేపాకు నూనెను తలకు పట్టించి మసాజ్ చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. గమనిక: కరివేపాకు డయాబెటిస్ కు ఒక సహజ నివారణ మాత్రమే. ఇది మందులకు ప్రత్యామ్నాయం కాదు. డయాబెటిస్ ఉన్నవారు వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి. కరివేపాకును ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా, డయాబెటిస్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చు.

# కొలెస్ట్రాల్ పెరిగితే చర్మంపై కనిపించే డేంజర్ సంకేతాలు ఇవే.. చెక్ చేసుకోండి!

మన శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే, అది కేవలం గుండె జబ్బులకే కాదు, చర్మ సమస్యలకు కూడా దారితీస్తుందని మీకు తెలుసా? అవును, మీరు విన్నది నిజమే! అధిక కొలెస్ట్రాల్ చర్మంపై వివిధ రూపాల్లో తన ఉనికిని చాటుకుంటుంది. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా, మనం కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. మరి, ఆ సంకేతాలు ఏమిటో, వాటిని ఎలా గుర్తించాలో తెలుసుకుందామా?కొలెస్ట్రాల్ అనేది మన శరీరంలో ఉండే ఒక రకమైన కొవ్వు పదార్థం. ఇది కణాల నిర్మాణానికి, హార్మోన్ల ఉత్పత్తికి అవసరం. అయితే, కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే, అది రక్తనాళాల్లో పేరుకుపోయి, రక్తప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. ఈ ప్రభావం చర్మంపై కూడా కనిపిస్తుంది. ఎందుకంటే, చర్మానికి పోషకాలు, ఆక్సిజన్ అందాలంటే రక్తప్రసరణ సక్రమంగా జరగాలి. కొలెస్ట్రాల్ పెరిగితే, ఈ ప్రక్రియ దెబ్బతింటుంది. కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు చర్మంపై కనిపించే సంకేతాలు: జాంథోమాస్ : కొలెస్ట్రాల్ చర్మం కింద పేరుకుపోయినప్పుడు ఏర్పడే చిన్న, పసుపు రంగు గడ్డలు. ఇవి కనురెప్పలు, మోచేతులు, మోకాళ్లు, చేతులు, పాదాలు మరియు పిరుదులపై ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి నొప్పిలేకుండా ఉంటాయి, కానీ కొలెస్ట్రాల్ స్థాయిలు చాలా ఎక్కువగా ఉన్నాయని సూచిస్తాయి. జాంథెలాస్మా : ఇది కనురెప్పలపై ఏర్పడే పసుపు రంగు మచ్చలు. ఇవి కొవ్వు పేరుకుపోవడం వల్ల ఏర్పడతాయి. ఇవి నొప్పిలేకుండా ఉంటాయి, కానీ కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తాయి. సోరియాసిస్ : సోరియాసిస్ అనేది చర్మంపై ఎర్రటి, పొలుసుల మచ్చలు ఏర్పడే ఒక చర్మ వ్యాధి. అధిక కొలెస్ట్రాల్ సోరియాసిస్ తీవ్రతను పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అంటే, కొలెస్ట్రాల్ పెరిగితే, సోరియాసిస్ మరింత బాధపెడుతుంది. చర్మం మంట, దురదతో ఇబ్బంది పెడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినప్పుడు ఎక్జిమా మరింత తీవ్రమవుతుంది. చర్మం పొరలు ఊడిపోవడం, దురద భరించలేనంతగా ఉండటం జరుగుతుంది. చర్మం రంగు మారడం: కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నప్పుడు చర్మం పసుపు రంగులోకి మారవచ్చు. ముఖ్యంగా అరచేతులు, అరికాళ్లలో ఈ మార్పును గమనించవచ్చు. దీనికి కారణం అధిక కొలెస్ట్రాల్ రక్తప్రసరణను దెబ్బతీయడమే. నెయిల్ బెడ్స్‌లో మార్పులు: గోళ్ల కింద ఉండే చర్మం రంగు మారడం, గోళ్లు పెళుసుబారడం లేదా గీతలు పడటం వంటివి కూడా కొలెస్ట్రాల్ పెరగడానికి సంకేతాలు కావచ్చు. గోళ్లు అందవిహీనంగా మారతాయి. చర్మంపై పుండ్లు ఏర్పడవచ్చు. ఇవి త్వరగా మానవు మరియు మళ్లీ మళ్లీ వస్తూ ఉంటా జుట్టురాలడం: అధిక కొలెస్ట్రాల్ జుట్టు రాలడానికి కూడా కారణమవుతుంది. జుట్టు పలుచబడటం లేదా ఎక్కువగా రాలడం వంటి సమస్యలు ఉంటే, కొలెస్ట్రాల్ పరీక్ష చేయించుకోవడం మంచిది. అంతే కాకుండా చర్మం సహజ తేమను కోల్పోయి పొడిగా మారుతుంది. ఇది కొలెస్ట్రాల్ పెరగడం వల్ల రక్తప్రసరణ సరిగా జరగకపోవడం వలన జరుగుతుంది. కొలెస్ట్రాల్‌ని ఎలా నియంత్రించాలి? ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చేపలు వంటివి ఎక్కువగా తినాలి. కొవ్వు పదార్థాలు, నూనె పదార్థాలు, జంక్ ఫుడ్ తగ్గించాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించవచ్చు. అధిక బరువు ఉంటే, తగ్గించుకోవడం చాలా ముఖ్యం. ధూమపానం మానేయాలి. ధూమపానం కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్‌ను నిర్లక్ష్యం చేస్తే, అది గుండె జబ్బులు, పక్షవాతం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. చర్మంపై కనిపించే సంకేతాలను గుర్తించి, సకాలంలో వైద్యుడిని సంప్రదించడం ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ సమస్యలకు దూరంగా ఉండవచ్చు.



# ఉదయాన్నే ఈ వాటర్ తాగితే.. హీరోయిన్‌ను కూడా మీ ముందు దిగదుడుపే!




ఒకప్పుడు, చాలా మందికి తెలియని ఓ రహస్యం ఉండేది. అదే కీరదోస నీళ్లు! మామూలుగా మనం కీరదోసకాయ ముక్కల్ని తినేసి, నీళ్లని పారబోస్తాం. కానీ, ఆ నీళ్లలోనే అసలు సిసలైన పోషకాలు దాగున్నాయని ఎంతమందికి తెలుసు? అవును, మీరు విన్నది నిజమే! కీరదోస నీళ్లు కేవలం దాహం తీర్చడమే కాదు, మన శరీరానికి ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. అవేంటో తెలుసుకోవాలని ఉందా? అయితే పదండి, కీరదోస నీళ్ల ప్రపంచంలోకి వెళ్దాం! కీరదోస నీళ్లలో దాగున్న నిధి: కీరదోసకాయలో 95% నీరే ఉంటుంది. అందుకే, దీని నీళ్లు మనల్ని తక్షణమే చల్లబరుస్తాయి. వేసవిలో వడదెబ్బ తగలకుండా కాపాడతాయి. అంతేకాదు, ఇందులో విటమిన్ కె, విటమిన్ సి, మెగ్నీషియం, పొటాషియం, మాంగనీస్ వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలోని అవయవాల పనితీరును మెరుగుపరుస్తాయి. అందాల ఆరోగ్యం కోసం: బరువు తగ్గాలనుకుంటున్నారా? కీరదోస నీళ్లు మీకు మంచి స్నేహితుడు. ఇందులో కేలరీలు చాలా తక్కువ. పైగా, జీర్ణక్రియను మెరుగుపరిచి, కొవ్వును కరిగిస్తాయి. కీరదోస నీళ్లలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి. చర్మం తేమగా, యవ్వనంగా కనిపిస్తుంది. కీరదోస నీళ్లలో ఉండే సిలికా, సల్ఫర్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా, దృఢంగా తయారవుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు: కీరదోస నీళ్లలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ కె ఎముకలను దృఢంగా చేస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. కీరదోస నీళ్లు అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తాయి. పేగులను శుభ్రంగా ఉంచుతాయి. కీరదోస నీళ్లు శరీరంలోని వ్యర్థాలను, విషపదార్థాలను బయటకు పంపిస్తాయి. మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కీరదోస నీళ్లలోని యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. కీరదోస నీళ్లు తయారు చేయడం చాలా సులభం! ఒక కీరదోసకాయను శుభ్రంగా కడిగి, చిన్న ముక్కలుగా తరగండి. ఈ ముక్కలను ఒక గ్లాసు నీటిలో వేసి, రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే ఆ నీటిని వడకట్టి తాగండి. కావాలంటే, రుచి కోసం నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా కలుపుకోవచ్చు. కీరదోస నీళ్లు ప్రకృతి మనకు ప్రసాదించిన ఓ వరం. వీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మరి ఇంకెందుకు ఆలస్యం? ఈరోజే కీరదోస నీళ్లను మీ ఆహారంలో భాగం చేసుకోండి. ఆరోగ్యాన్ని, అందాన్ని సొంతం చేసుకోండి!

# ఆవలింతలు వల్ల ఎన్ని నష్టాలో తెలిస్తే జీవితంలో మళ్లీ ఆవలించరు

ఆవలింత అనేది మన శరీరం చేసే ఒక సహజమైన ప్రక్రియ. సాధారణంగా అలసట, నిద్రలేమి, బోర్‌డం వంటి కారణాల వల్ల ఆవలింతలు వస్తాయి. అయితే, అతిగా ఆవులించడం కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతంగా ఉండవచ్చు. ఇది నిద్ర వచ్చే ముందు జరిగే అసంకల్పిత చర్య.ఆవులించినప్పుడు 1 మనం చెవులు రిక్కించి, గట్టిగా ఊపిరి పీల్చి కొంత సమయం తర్వాత విడిచిపెడతాము. ఆవులించినప్పుడు ఒళ్ళు విరుచుకుంటే దానిని పాండిక్యులేషన్ అంటారు. అయితే, ఆవలింత వల్ల కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఆవలింత వల్ల కలిగే ప్రయోజనాలు మెదడు చల్లబరుస్తుంది: ఆవలింత సమయంలో, మనం లోతుగా శ్వాస తీసుకుంటాము. దీని వల్ల మెదడుకు ఎక్కువ ఆక్సిజన్ అందుతుంది. ఇది మెదడును చల్లబరుస్తుంది, దాని పనితీరును మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: ఆవలింత సమయంలో, మన కండరాలు సాగుతాయి. ఇది ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. మెలకువగా ఉంచుతుంది: ఆవలింత మెదడును ఉత్తేజపరుస్తుంది, ఇది మనల్ని మెలకువగా ఉంచుతుంది. సాంఘికంగా సహాయపడుతుంది: ఆవలింత ఒక అంటు వ్యాధిలాంటిది. ఒకరు ఆవులిస్తే, పక్కనున్నవారు కూడా ఆవులిస్తారు. ఇది ఒక సామాజిక సంకేతంగా పరిగణించవచ్చు. అయితే, అతిగా ఆవులించడం కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతంగా ఉండవచ్చు. ఇక అన్ని యూనివర్సిటీల్లో 5 ఆవలింత వల్ల కలిగే నష్టాలు అలసట: ఆవలింతలు ఎక్కువగా వస్తుంటే, అది అలసటకు సంకేతం. గుండె సమస్యలు: కొన్ని అధ్యయనాల ప్రకారం, అతిగా ఆవులించడం గుండె సమస్యలకు సంకేతంగా ఉండవచ్చు. శ్వాసకోశ సమస్యలు: అతిగా ఆవులించడం వల్ల శ్వాసకోశ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. మెదడు సమస్యలు: నిద్ర లేమి, అలసట వంటి కారణాల వల్ల మెదడుకు సరిపడా ఆక్సిజన్ అందకపోవడం వల్ల మెదడుకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. మానసిక సమస్యలు: అతిగా ఆవులించడం వల్ల మనసులో అనిశ్చితత, ఆందోళన వంటి భావనలు తలెత్తవచ్చు. నిద్రలేమి: శరీరానికి సరిపడినంతగా నిద్ర లేకపోతే ఆవలింతలు వస్తుంటాయి. మందుల దుష్ప్రభావాలు: కొన్ని మందుల దుష్ప్రభావాలు, మోతాదు ఎక్కువ అవడం వల్ల కూడా ఆవలింతలు వస్తాయి. జీర్ణక్రియ సమస్యలు: ఎక్కువగా ఆవలించడం వల్ల జీర్ణక్రియ వ్యాధులకు కూడా కారణం అవుతుంది. నిద్ర రుగ్మతలు: స్లీప్ అప్నియా లేదా నార్కోలెప్సీ వంటి నిద్ర రుగ్మతలు ఉండటం వల్ల ఆవలింతలు వస్తాయి. ఆందోళన లేదా ఒత్తిడి: ఆవలింత కూడా ఆందోళన, ఒత్తిడికి ఒక లక్షణమే.పార్కిన్సన్స్, మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి మెదడుకు సంబంధించిన సమస్యలు ఉన్నవారిలో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి.







# డాకు మహారాజ్... రెండో వారంలో ఎక్కువ!



బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందిన 'డాకు మహారాజ్' సినిమా 2025 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా దాదాపు రూ.150 కోట్ల వసూళ్లు రాబట్టినట్లు చిత్ర యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించారు. సినిమాలో బాలయ్య నటనకు, తమన్ సంగీతం కి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. దర్శకుడు బాబీ డాకు మహారాజ్ సినిమాను రూపొందించిన విధానంకు ఫ్యాన్స్ ఫిదా అవుతారు అంటూ రివ్యూలు వచ్చాయి. బాలయ్య ఫ్యాన్స్ కోసం అంటూ బాలయ్య ను హైలైట్ చేసి చూపించి బాబీ తీసిన విధానం ఆకట్టుకుంది అంటూ విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు. ఓటీటీలో మరో ట్విస్ట్ డాకు మహారాజ్ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేదు. సంక్రాంతికి వస్తున్నాం సినిమా కారణంగా డాకు మహారాజ్‌కి కాస్త డ్యామేజ్ జరిగింది అనేది కొందరి అభిప్రాయం. బాక్సాఫీస్ లెక్కలు పక్కన పెడితే ప్రస్తుతం ఈ సినిమా ఓటీటీలో తెగ సందడి చేస్తుంది. రెండు వారాల క్రితం నెట్ ఫ్లిక్స్ ద్వారా డిజిటల్ ప్రపంచంలోకి డాకు మహారాజ్ ఎంట్రీ ఇచ్చాడు. అప్పటి నుంచి ఓటీటీ ప్రేక్షకులు సినిమాను తెగ ఎంజాయ్ చేస్తున్నారు. మొదటి వారంలో నెట్‌ఫ్లిక్స్‌లో 2.4 మిలియన్ల మంది చూశారని అధికారికంగా ప్రకటన వచ్చింది. ఒక తెలుగు సినిమాకు ఆ స్థాయిలో వ్యూస్ రావడం సాధారణమైన విషయం కాదు. నాన్ ఇంగ్లీష్ కేటగిరీలో డాకు మహారాజ్ రెండు వారాలుగా నెట్‌ఫ్లిక్స్‌లో ట్రెండ్ అవుతూనే ఉంది. కేవలం ఇండియాలోనే కాకుండా దాదాపు 15 దేశాల్లో సినిమా ట్రెండ్ అయింది. చివరకు పాకిస్తాన్‌లో సైతం డాకు మహారాజ్‌ను అధికంగా చూశారని నెట్‌ఫ్లిక్స్ లెక్కలు చెప్పాయి. డాకు మహారాజ్ సినిమాను మొదటి వారంతో పోల్చితే రెండో వారంలో ఓటీటీ ప్రేక్షకులు ఎక్కువగా చూశారు. నెట్‌ఫ్లిక్స్ అధికారిక లెక్కల ప్రకారం డాకు మహారాజ్ సినిమాను రెండో వారంలో 2.6 మిలియన్‌ల మంది చూశారు. ఇప్పటి వరకు దాదాపుగా అయిదు మిలియన్‌ల మంది సినిమాను స్ట్రీమింగ్ చేసినట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. బాలకృష్ణ వరుసగా అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాలతో విజయాలను సొంతం చేసుకుని హ్యాట్రిక్ సాధించాడు. డాకు మహారాజ్ సినిమాతో డబుల్ హ్యాట్రిక్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. థియేట్రికల్ రిలీజ్‌తో పాటు ఓటీటీ స్ట్రీమింగ్‌లోనూ భగవంత్ కేసరి సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. బాలకృష్ణకు జోడీగా ప్రగ్యా జైస్వాల్ నటించగా కీలక పాత్రల్లో ఊర్వశి రౌతేలా, శ్రద్దా శ్రీనాథ్‌లు నటించారు. బాలీవుడ్ స్టార్ బాబీ డియోల్ స్టైలిష్ విలన్ గా నటించి మెప్పించారు. తమన్ నాల్గవ సారి బాలయ్య సినిమాకు అదిరిపోయే మ్యూజిక్‌ను ఇచ్చి ఫ్యాన్స్‌కి ఫుల్ కిక్ ఇచ్చాడు. దబిడిదిబిడి సాంగ్ అంతర్జాతీయ స్థాయిలో ట్రెండ్ అవుతూ, పాటకి ఎంతో మంది రీల్స్ చేస్తున్నారు.


# గేమ్ ఛేంజర్: ఓటీటీలో మరో ట్విస్ట్

సినిమా థియేటర్స్‌లో విడుదలైన తర్వాత ఓటీటీలో ఎప్పుడు వస్తుందనే ఆసక్తి ప్రేక్షకుల్లో ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. కానీ, భారీ బడ్జెట్, స్టార్ హీరో ఉన్న సినిమాలు సాధారణంగా ఓటీటీలో త్వరగా రానివ్వరు. కానీ, రామ్ చరణ్ శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన గేమ్ ఛేంజర్ మాత్రం ఈ విషయంలో విభిన్నంగా నిలిచింది. సినిమా రిలీజ్ అయ్యాక నెల దాటకముందే అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అందుబాటులోకి వచ్చేసింది. అయితే ఈ సినిమా హిందీ హక్కుల విషయంలో మరో కొత్త ట్విస్ట్ ఇప్పుడు బయటకొచ్చింది. సాధారణంగా ఓటీటీ హక్కులన్నీ ఒకే వేదిక దక్కించుకోవడం చూస్తూనే ఉంటాం. కానీ గేమ్ ఛేంజర్ విషయంలో అలాంటి పరిస్థితే లేదు. ఈ సినిమా హిందీ వెర్షన్ హక్కులను జీ5 దక్కించుకుంది. అంటే తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో చూడాలంటే అమెజాన్ ప్రైమ్ వెళ్లాల్సిందే. కానీ, హిందీలో చూడాలంటే మాత్రం జీ5 సబ్‌స్క్రిప్షన్ అవసరం. ఇది ఓటీటీ బిజినెస్ లో న్యూ స్ట్రాటజీ కావచ్చు. హిందీలో మన ఫ్లాప్ సినిమాలు కూడా ఒక రేంజ్ లో క్రేజ్ అందుకుంటున్నాయి. ఇక నిర్మాత దిల్ రాజు హిందీ వెర్షన్ ను సెపరేట్ డీల్ తో సెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాపై తొలినాళ్లలో భారీ అంచనాలు ఉండగా, థియేటర్స్‌లో రిలీజ్ తర్వాత మాత్రం మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది. కథనానికి అందరూ మంచి మార్కులు వేయకపోయినా, విజువల్స్, గ్రాండ్ ప్రొడక్షన్ వాల్యూస్ మాత్రం సినిమాను ఒక కొత్త లెవల్‌లో నిలబెట్టాయి. థియేట్రికల్ రన్ అంతంత మాత్రమే అనిపించినా, హిందీ ఓటీటీలో మాత్రం ఈ సినిమా కొత్తగా ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే హిందీ వెర్షన్ ఆలస్యం కావడం మరో అనుమానాన్ని రేకెత్తిస్తోంది.



ఇప్పటి వరకు హిందీ వెర్షన్ రిలీజ్ డేట్‌ను జీ5 ప్రకటించలేదు. సాధారణంగా ఒకేసారి అన్ని భాషల్లో ఓటీటీలో విడుదల చేస్తుంటారు. కానీ, హిందీలో మాత్రం ఆలస్యం అవ్వడం వెనుక స్పష్టమైన కారణాలు తెలియడం లేదు. దిల్ రాజు నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా, భారీ తారాగణం కూడా ఉండటంతో హిందీ మార్కెట్‌లో కూడా మంచి రీచ్ ఉంటుంది అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సినిమా పెద్ద ఎత్తున వసూళ్లు రాబట్టకపోయినా, ఓటీటీలో ఈ సినిమాకు బాగా డిమాండ్ ఏర్పడిందని సమాచారం. అయితే, భిన్నమైన ఓటీటీ వేదికలు సినిమాకు ఎలా సహాయపడతాయనే దానిపై ట్రేడ్ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. గేమ్ ఛేంజర్ ఓటీటీ స్ట్రీమింగ్ ద్వారా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# అనుష్క ఘాటీ.. సౌండ్ చేసేదెప్పుడు?



అనుష్క శెట్టి చేసిన ప్రతి సినిమాకి ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. నటనలో ఉండే నేచురల్ ఫీలింగ్, స్టోరీ సెలెక్షన్ చూసిన అభిమానులు అమ్మడి సినిమా కోసం ఎప్పుడూ ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. ఇప్పుడు అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న ఘాటీ మూవీ కూడా ప్రేక్షకుల్లో మంచి హైప్ క్రియేట్ చేసుకుంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్ విడుదలైనప్పుడే ఆసక్తిని పెంచింది. కానీ ఇప్పుడు సినిమా రిలీజ్ దగ్గర పడుతున్నా ప్రమోషన్స్ విషయంలో మేకర్స్ మౌనంగా ఉండటం హాట్ టాపిక్ గా మారింది. సాధారణంగా అనుష్క లాంటి స్టార్ హీరోయిన్ ఒక సినిమా చేస్తే, దాని ప్రమోషన్స్ మామూలుగా ఉండవు. బాహుబలి తర్వాత అనుష్క చేసిన ప్రతి సినిమాకీ ఓ ప్రత్యేకమైన ప్రచారం ఉండేది. కానీ ఘాటీ విషయంలో ఇప్పటివరకు పెద్దగా ప్రచారం జరగకపోవడం అభిమానులను కాస్త అసహనానికి గురిచేస్తోంది. ఇప్పటి వరకు వచ్చిన అప్డేట్స్ ప్రకారం ఈ సినిమా కథలో అనుష్క చాలా పవర్ఫుల్ రోల్ పోషిస్తున్నట్లు తెలుస్తోంది. నేరస్తురాలిగా మారిన ఓ బాధితురాలి కథను స్పష్టంగా చూపించనున్నట్లు టాక్. ఈ సినిమా షూటింగ్ చాలా వేగంగా పూర్తయింది. క్రిష్ తన స్పీడ్ వర్క్‌తో మంచి గుర్తింపు అందుకున్నాడు. గౌతమిపుత్ర శాతకర్ణి లాంటి హిస్టారికల్ మూవీని తక్కువ సమయంలోనే ఫినిష్ చేసిన క్రిష్, ఇప్పుడు ఘాటీ ని కూడా అదే స్పీడులో కంప్లీట్ చేశాడు. మధ్యలో హరిహర వీరమల్లు చేసినా పవన్ కళ్యాణ్ పాలిటిక్స్ కారణంగా ఆలస్యం అవుతూ వచ్చింది. ఇక ఆ సినిమా నుంచి సైలెంట్ గా బయటకు వచ్చి అనుష్కతో ఘాటీ సినిమాను సెట్స్ పైకి తెచ్చాడు క్రిష్. కానీ షూటింగ్ ఫినిష్ అయినప్పటి నుంచి ప్రమోషన్లపై మేకర్స్ నుంచి స్పందన లేకపోవడంతో రకరకాల గాసిప్స్ పుట్టుకొస్తున్నాయి. ఇక మేకర్స్ లేటెస్ట్ ప్లాన్ ప్రకారం, అనుష్క మార్చి మిడ్ నుండి లేదా ఏప్రిల్ ప్రారంభంలో ప్రమోషన్స్ మొదలుపెట్టనున్నట్లు సమాచారం. ఆమె సినిమా ప్రమోషన్‌లో భాగంగా పలు ఇంటర్వ్యూలు, స్పెషల్ ఈవెంట్స్‌లో పాల్గొనవచ్చని తెలుస్తోంది. అయితే ఇప్పటివరకు అధికారిక అప్డేట్ మాత్రం లేదు. ఇప్పటికే ఘాటీ ఓటీటీ హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడియో కొనుగోలు చేసిందని వార్తలు వచ్చాయి. థియేట్రికల్ బిజినెస్ లో కూడా మంచి డీల్స్ దక్కినట్లు తెలుస్తోంది. ఇక సినిమాను ఏప్రిల్ 18న రిలీజ్ చేయాలని చూస్తున్నారు. ఈక్రమంలో ప్రమోషన్ డోస్ పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరి ఈసారి అనుష్క తన నటనతో ఎలాంటి థ్రిల్ ను ఇస్తుందో చూడాలి.



# సంతాన ప్రాప్తిరస్తు టీజర్.. నవ్విస్తూనే ఆలోచింపజేసే కాన్సెప్ట్!

తెలుగు సినిమా సరికొత్త కాన్సెప్ట్‌లను ఎంచుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. తాజాగా సంతాన ప్రాప్తిరస్తు అనే చిత్రంతో ఫన్, ఫ్యామిలీ ఎమోషన్స్, కామెడీ మిక్స్ చేసి ఓ విభిన్నమైన కథను తెరపై ఆవిష్కరించనున్నారు. మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్లపై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించిన ఈ మూవీకి సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. ఇక టీజర్‌ను యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రిలీజ్ చేయగా, ఇది ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంద్. విక్రాంత్, చాందిని చౌదరి జంటగా నటిస్తున్న ఈ సినిమాలో ప్రధానంగా ఓ యువకుడి జీవితంలో ఎదురయ్యే అనూహ్యమైన సమస్యను వినోదంతో చూపించారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా జీవితాన్ని గడిపే విక్రాంత్ పెళ్లి తర్వాత కొత్త సమస్యను ఎదుర్కొంటాడు. తండ్రికాబోతున్నాననే ఆనందాన్ని పొందేలోపే, అనుకోని వైద్య సమస్యతో ఎదురైన విపత్కర పరిస్థితి కథలో కీలక మలుపు తీసుకొస్తుంది. అతని శరీరంలో 'లో స్పెర్మ్ కౌంట్' ఉండటంతో పిల్లలు కలగడం కష్టమని వైద్యులు చెబుతారు. ఇక దీనిని అధిగమించేందుకు అతను 100 రోజుల మిషన్ ప్రారంభిస్తాడు. ఈ సినిమాకు కీలకంగా నిలిచే పాత్రలు వెంకటేష్, తరుణ్ భాస్కర్, వెన్నెల కిషోర్, అభినవ్ గోమటం మరింత ఫన్ క్రియేట్ చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే జీవన్ కుమార్, శ్రీలక్ష్మి, హర్షవర్ధన్, తాగుబోతు రమేశ్, అభయ్ బెతిగంటి, కీర్తి, అనిల్ గీలా, సద్దాం తదితరులు మరికొన్ని పాత్రలలో అలరించనున్నారు. ముఖ్యంగా వెన్నెల కిషోర్ కామెడీ, అభినవ్ గోమటం, తరుణ్ భాస్కర్ టైమింగ్ డైలాగ్స్ టీజర్‌ను మరింత ఆసక్తికరంగా మార్చాయి. టీజర్‌లో చూపించిన కామెడీ సన్నివేశాలు ఆకట్టుకునేలా ఉండగా, స్టోరీ మాత్రం చాలా డిఫరెంట్‌గా కనిపిస్తోంది. కథలోని ట్విస్ట్‌లు, రొమాంటిక్ ఎలిమెంట్స్, ఎమోషనల్ ఎంగేజ్‌మెంట్ కూడా హైలైట్‌గా మారాయి. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే హాస్యపూరిత సన్నివేశాలు సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచేశాయి. ఒక వైపు కామెడీ, మరోవైపు కుటుంబ సంబంధాలు, భార్యాభర్తల మధ్య ఉండే సమస్యలను సరదాగా పరిచయం చేయడం ఈ సినిమా ప్రత్యేకతగా మారింది. ఇక డైలాగ్స్ కూడా ఆలోచింపజేస్తున్నాయి. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ సినిమాను పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కించారు. ం:అఆ, ఆహా నా పెళ్లంట వంటి ఎంటర్‌టైనింగ్ వెబ్ సిరీస్‌లను రూపొందించిన ఆయన, మరోసారి తన మార్క్‌ను చూపించబోతున్నట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ సినిమా ఉండబోతోందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది. త్వరలోనే సినిమా థియేటర్లలో సందడి చేయనుంది.



# కాంగ్రెస్ లో చిచ్చు పెట్టేసిన మల్లన్న

హైదరాబాద్, మార్చి 6, తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో బీసీ నేతల ఆరోపణలు క్రమంగా పెరుగుతున్నాయి. పార్టీ నుంచి సస్పెండ్ అయిన తీన్మార్ మల్లన్న ప్రెస్ మీట్ పెట్టి సంచలన ఆరోపణలు చేశారు. తనను కాంగ్రెస్ నుంచి పంపించడం ద్వారా బీసీ ఉద్యమం ఆగిపోతుందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారని అన్నారు. ఇప్పుడు వచ్చిన బీసీ ఉద్యమం మామూలుది కాదని స్పష్టం చేశారు. కులగణన తప్పుల తడక అని తాను నిరూపిస్తాన్నారు. సర్వే విష యం లో ముఖ్యమంత్రికే చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అగ్రకులాలను ఎక్కువ చేసి చూపించారని ఆరోపించారు. సీఎం కుర్చీకి పునాది వేసింది తానేనన్నారు. మహబూబ్ నగర్‌లో వంశీచంద్ రెడ్డి ఓటమికి రేవంత్ కారణమని కూడా ఆరోపించారు. మల్లన్న ఆరోపణలపై మరో సీనియర్ నేత మధుయాష్కీ స్పందించారు. రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న సన్నిహితుడన్నారు. ఆయన ఆరోపణలపై రేవంత్, పీసీసీ చీఫ్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్లు, అగ్రకులాల వాళ్లు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘన పనులు చేసినా చర్యలు తీసుకోరని.. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశాడు.. మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా అని ప్రశ్నించారు. కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా తనను మాత్రం పిలవలేదన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ చేసిన వ్యాఖ్యలను వంశీచంద్ రెడ్డి ఖండించారు. మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇవ్వడం వల్లనే తాను ఓడిపో?యనన్నారు. తీన్మార్ మల్లన్న తనపై చేసిన ఆరోపణలను జానారెడ్డి ఖండించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని.. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదన్నారు. తనను ఎవరు తిట్టినా పట్టించుకోనని.. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరమన్నారు. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం ఆడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. మొత్తంగా తీన్మార్ మల్లన్న రేవంత్, కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలు కలకలం రేపాయి. ఈ వేడి మరికొద్ది రోజులు కొనసాగే అవకాశం ఉంది.

# మహిళలకు బస్సులు


నల్గొండ, మార్చి 6, మహిళా దినోత్సవం సందర్భంగా రేవంత్ సర్కార్ మహిళలకు శుభవార్త చెప్పింది. ఉపాధి కల్పనలో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.మొదటి విడతలో 150 మండల సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులు ఇవ్వనుంది. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయిస్తామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె రూపంలో రూ.77,220 చెల్లించనుంది ఆర్టీసీ.బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వనుంది ప్రభుత్వం. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు నడవనుండటం దేశంలోనే తొలిసారి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా 50 బస్సులను లాంఛనంగా ప్రారంభించనున్నారు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్.మహిళా స్వయం సహాయక బృందాలతో బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా ఇప్పటికే ఒప్పందాలు కుదిరాయి. మొదటి విడతలో 50 అద్దె బస్సులకు సీఎం చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించనున్నారు.మొదటి దశలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో(మహబూబ్ నగర్, కరీంనగర్) మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులను కేటాయిస్తారు. మొదటి దశలో మహిళా సంఘాల ద్వారా 150 బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.. వాటి నిర్వహణ బాధ్యతల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనుంది.ఆర్టీసీ బస్సుల కొనుగోలు ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు మొదలైన అంశాలపై అధికారులు సమగ్ర నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తుది నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సుల సంఖ్యను పెంచాలనే డిమాండ్ ఉంది. ఈ విషయంలో, మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలని, వారు కొనుగోలు చేసే బస్సులను అద్దెకు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# టాస్క్ సంస్థకు నీతి ఆయోగ్ ప్రశంసలు

బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్క్‌కు నీతి ఆయోగ్ ప్రశంసలు కురిపించడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షంతెలంగాణ యువతకు మరియు విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని మేము చేసిన కృషికి ఇది గుర్తింపుకేటీఆర్భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వం ప్రారంభించిన తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)కు నీతి ఆయోగ్ ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంలో నీతి ఆయోగ్ ప్రశంసలు తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మా ప్రభుత్వం చేసిన కృషికి నిదర్శనమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో నీతి ఆయోగ్ నివేదిక గురించి ప్రస్తావిస్తూ, టాస్క్ ద్వారా తెలంగాణ యువతకు మరియు విద్యార్థులకు కలిగిన ప్రయోజనాలను కేటీఆర్ గుర్తు చేశారు.2014లో తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మార్గదర్శనంలో టాస్క్‌ను ప్రారంభించి, అనేక విజయాలు సాధించిందని కేటీఆర్ తెలిపారు. ముఖ్యంగా, టాస్క్ ద్వారా పారిశ్రామిక వర్గాలు, విద్యారంగం మరియు ప్రభుత్వాలను కలుపుతూ, నాణ్యమైన మానవ వనరుల తయారీకి, శిక్షణకు టాస్క్ ఎంతగానో ఉపయోగపడిందని ఆయన అన్నారు. టాస్క్ సాధించిన విజయాలను నీతి ఆయోగ్ తన నివేదికలో ప్రత్యేకంగా ప్రస్తావించడం పట్ల కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ యువత కోసం స్కిల్లింగ్ రంగంలో చేసిన సేవకు దక్కిన గుర్తింపని ఆయన అభివర్ణించారు.గత పది సంవత్సరాలలో టాస్క్ సంస్థ అనేక గొప్ప విజయాలు సాధించిందని కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యంగా, 761 కాలేజీలలోని విద్యార్థులకు శిక్షణ ఇచ్చిందని, 9 లక్షల 84 వేల మంది విద్యార్థులకు మరియు 18,650 మంది ఫ్యాకల్టీకి శిక్షణ అందించిందని ఆయన గుర్తు చేశారు. దిశగా టాస్క్ సంస్థ ఆవిర్భావం మరియు దాని పనితీరు ఒక గొప్ప మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు.

# బాచుపల్లిలో కారు బీభత్సం.. అతివేగంతో ప్రైవేటు పాఠశాల ప్రహారీకి ఢీ

దుండిగల్, మార్చి6: బాచుపల్లిలో ఓ కారు బీభత్సం సృష్టించింది. మితిమీరన వేగంతో వచ్చిన వాహనం అదుపుతప్పడంతో రోడ్డు పక్కన ఉన్న పలు షాపులను ఢీకొట్టింది. చివరకు ఓ ప్రైవేటు స్కూల్ ప్రహారీ గోడను ఢీకొట్టడంతో ఆగిపోయింది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్‌లోని ఐడీపీఎల్‌కు చెందిన విష్ణువర్ధన్ రెడ్డి అనే యువకుడు గురువారం ఉదయం హ్యుందాయి వెర్నా కారు(టీఎస్ 14 ఇఈ7200)లో ప్రగతి నగర్ కమాన్ వైపు నుండి బాచుపల్లి వైపు



వెళుతున్నాడు. ఈ క్రమంలోబాచుపల్లిలోని వీఆర్ఎన్ విజ్ఞాన జ్యోతి స్కూల్ సమీపంలో మితిమీరిన వేగం కారణంగా కారు అదుపుతప్పింది. దీంతో రోడ్డు పక్కనే పాపయ్య అనే వ్యక్తికి చెందిన చెరుకు రసం బండితో పాటు.. పక్కనే ఉన్న సెల్‌ఫోన్ యాక్సరీస్ షాపును ఢీకొట్టింది. అప్పటికీ కారు కంట్రోల్ కాకపోవడంతో పక్కనే ఉన్న వీఆర్ఎస్ విజ్ఞాన జ్యోతి ప్రైవేటు పాఠశాల ప్రహారీని ఢీకొట్టింది. అప్పుడు కారు ఆగిపోయింది.ఈ ప్రమాదంలో మొబైల్ యాక్సరీస్ డబ్బా పూర్తిగా ధ్వంసం కాగా, అందులోని సామాను సైతం పాడైపోయింది. అదే సమయంలో చెరుకు రసం బండి సైతం దెబ్బతిన్నది. కారు గోడకు ఢీకొట్టడంతో కారు ముందు భాగంతో పాటు ప్రహారీ గోడ కూడా స్వల్పంగా దెబ్బతిన్నది. చెరుకు రసం బండి యజమాని పాపయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మితిమీరిన వేగమే కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.ఈ ప్రమాదంలో మొబైల్ యాక్సెసరీస్ డబ్బా ధ్వంసం కాగా అందులోని సామాను సైతం పాడైంది. అదే సమయంలో చెరుకురసం బండి సైతం దెబ్బతింది. కారు గోడకు ఢీకొట్టడంతో కారు ముందు భాగంతో పాటు ప్రహ రి గోడ సైతం స్వల్పంగా దెబ్బతింది. చెరుకు రసం బండి యజమాని పాపయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మితిమీరిన వేగం కారణంగానే కారు అదుపుతప్పి ప్రమాదం సంభవించినట్లు పోలీసులు పేర్కొంటున్నారు .

# మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్స్ లో రోబోటిక్ సర్జరీ సేవలు ప్రారంభం

దుండిగల్, మార్చి 6 : హైదరాబాద్ శివారులోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలో రోబోటిక్ సేవలను ప్రారంభించారు. ఎస్ఎస్ఐ మంత్ర 3.0 పేరిట ఏర్పాటు చేసిన రోబోటిక్ సర్జరీ సేవలను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సతీమణి , మల్లారెడ్డి విశ్వవిద్యాలయం ఛాన్స్ లర్ కల్పనా రెడ్డి , మల్లారెడ్డి వైద్యశాలల చైర్మన్ డా. సీహెచ్ భద్రారెడ్డి, వైస్ చైర్మన్, డా. సీహెచ్ ప్రీతి రెడ్డిలు గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డా. భద్రారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోనే తొలి శస్త్ర చికిత్స రోబోటిక్ వ్యవస్థను తమ వైద్యశాలలో ప్రవేశపెట్టడం గర్వకారణంగా ఉందని అన్నారు. రోబోటిక్ సర్జరీ ద్వారా కచ్చితత్వంతో తక్కువ సమయంలో శస్త్ర చికిత్సను పూర్తి చేయడంతో పాటు రోగి వేగంగా కోలుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి వైద్య సేవలను ఇక్కడి ప్రజలకు అందించాలన్న సంకల్పంతోనే



ముందుకు సాగుతున్నామని అన్నారు. అందులో భాగంగానే రోబోటిక్ సర్జరీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు.డా. ప్రీతి రెడ్డి మాట్లాడుతూ.. రోబోటిక్స్ ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులకు నాందివలుకుతుందని తెలిపారు. అత్యంత అధునాతనమైన రోబోటిక్ వ్యవస్థ ఎస్ఎస్ఐ మంత్ర 3.0 సేవలను మొట్టమొదటిసారిగా మల్లారెడ్డి నారాయణ వైద్యశాలలో ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. దీని ద్వారా వైద్య రంగంలోని సాంకేతికత వినియోగంలో తమ వైద్యశాల ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. సంక్లిష్టమైన గుండె, కిడ్నీలకు సంబంధించిన శస్త్ర చికిత్సల్లోఈ అధునాతన రోబోటిక్ సర్జరీ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రోగి సైతం త్వరగా కోలుకుంటారని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆర్థోపెడిక్ సర్జరీలలో తాము ఈ విధానాన్ని వినియోగిస్తున్నామని ఆమె తెలిపారు. ప్రస్తుతం ప్రారంభించిన సర్జరీ సేవలు నార్త్ హైదరాబాద్‌లోనే కేవలం తమ వైద్యశాలలో అందుబాటులో ఉండటం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తద్వారా రోగులకు కచ్చితత్వంతో కూడిన మెరుగైన సేవలను అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# సీఏలో గోల్డ్ మెడల్ సాధించిన మణిశంకర్‌ను అభినందించిన ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్ : జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రానికి చెందిన వ్యక్తి సీఏలో ఆల్ ఇండియా టెస్టులో గోల్డ్ మెడల్ సాధించిన పరకాల మణిశంకరును ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభినందించారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నిరుపేద కుటుంబానికి చెందిన పరగాల శ్రీనివాస్, సుకుమారి దంపతుల కుమారుడు పరకాల మణిశంకర్ చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తూ ఇటీవల జరిగిన ఇన్సూరెన్స్ రిస్క్ మేనేజ్‌మెంట్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా టెస్ట్ లో మొదటి స్థానంలో నిలిచాడు.ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఐసిఏఐ అధ్యక్షుడు సీఏ రంజిత్ కుమార్ అగర్వాల్, ఐసిఏఐ ఉపాధ్యక్షులు సిఏ చరణ్ జోత్ సింగ్ నందా చేతుల



మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి మణిశంకర్ తో పాటు అతని తండ్రి పరకాల శ్రీనివాసును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, జిల్లా నాయకులు సీహెచ్ నరేందర్ రెడ్డి, బెలిదర్ వెంకన్న, పోగుల సారంగపాణి, అంబటి కిషన్ రాజు, కొలిపాక సతీష్, జీడీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విదేశాలకు వెళ్లిన విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందడంలేదు

హైదరాబాద్,విదేశీ విద్యా పథకం కింద ఎంపికై, విదేశాలకు వెళ్లిన విద్యార్థులు స్కాలర్ షిప్ డబ్బులు రాక ఆవేదన చేందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తుండడం.. పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా మారుతున్నది. ఇదే విషయమై డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదలకు మార్చి వరకు సమయం ఉందని మంత్రి సీతక్క గారు సమాధానం చెప్పారు. ఈ మాట చెప్పి మూడు నెలలు పూర్తి కావస్తుంది, ఇప్పటివరకు మూడు రూపాయల బకాయిలు కూడా చెల్లించిన దాఖలు లేవు. రేవంత్ సర్కారుకు బడా కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడం పై ఉన్న ధ్యాస, పేద విద్యార్థుల చదువులకు బకాయిలు చెల్లించడం పై లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సహా అగ్రవర్ణ పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి, ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో కేసీఆర్ గారు ప్రారంభించిన విదేశీ విద్య పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తున్నది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఒక్క విద్యార్థిని కూడా ఈ పథకం కింద ఎంపిక చేయలేదు. ఏడాదిన్నరగా ప్రక్రియ దరఖాస్తుల దశలోనే నిలిచిపోయింది.కొందరు దరఖాస్తుదారులు ఇప్పటికే అప్పులు చేసి విదేశీ విద్యకు వెళ్లగా, మరికొందరు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పథకంలో ఎంపిక అవుతామేమో అనే ఆశతో ఇక్కడే ఉండి ఎదురు చూస్తున్నారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

శ్రీశైలం(విజయ సారథి):లోకకల్యాణంకోసం దేవస్థానం గురువర్స్ ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీ సేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.



లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపంలో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు.శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి

# ఘనంగా పిఠాపురం రావువెంకట బహదూర్ మహారాజా 61వ వర్ధంతి




.కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా పిఠాపురం రావు వెంకట కుమార్ మహిపతి సూర్యారావు బహదూర్ 61వ వర్ధంతి పురస్కరించుకొని మార్చ్ ఆరో తేదీ గురువారం పేదలకు అన్నదానం వస్త్రదానం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి పిఠాపురం సంస్థాన సత్రం ఈవో నున్న శ్రీరాములు అధ్యక్షతన ముఖ్యఅతిథిగా ఫౌండ్రి ట్రస్టీ ఆర్. వి .ఎం. ఆర్. రత్నారావు, పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు తదితరులు ముఖ్య అతిథిగా పాల్గొని రాజా బహదూర్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఈ సందర్భంగా వారు చేతుల మీదుగా పేదలకు అన్నదానం,వస్త్ర దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సురవరపు సురేష్, ఆర్. రమేష్, మాకినీడి రంగబాబు, బొజ్జ కుమార్, టైల్స్ బాబీ, బిజెపి గండి కొండలరావు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో బస్సుల కొరత

## మండిపడుతున్న భక్తులు

యాదాద్రి భువనగిరి,యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నారసింహస్వామి దేవస్థానంలో భక్తులు బస్సుల కొరతతో నానాకష్టాలు పడుతున్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో దేవస్థాన అధికారులు విఫలం అయ్యారు. బ్రహ్మోత్సవాల పేరిట ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధికారులు మాత్రం భక్తులను కొండపైకి చేరవేసే బస్సుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు,. కొండపైకి కిందికి గురువారం నాడు కేవలం నాలుగు బస్సులు దేవస్థాన అధికారులు పెట్టారు. గంటల తరబడి బస్సుల కోసం వెయిట్ చేస్తున్న భక్తులు భక్తులు రాకపోవడంతో మహిళా భక్తురాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. సరైన బస్సు లేకపోవడంతో డ్రైవర్ సీట్ లో నుండి బస్సు లోపలికి వెళ్తున్న భక్తులు పిల్లలను కూడా భక్తులు కిటికీలో నుండి బస్సులు ఎక్కిస్తున్నారు. కొండపైకి వెళ్లే బస్సులో కూడా ఓవర్ లోడ్ తో వెళ్తున్నాయి కనీసం 30 మంది వెళ్లాల్సిన బస్సులో 60 మందికి పైగా వెళ్తున్నారు . గాల్లో దీపం లాగా భక్తుల ప్రయాణాలు ఉన్నాయని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు భక్తులు. కొండపైకి వెళ్లాలంటే కార్ కి 500 రూపాయలు చెల్లించాల్సిందే, కనీసం 500 రూపాయలతో వచ్చిన ఆదాయంతో అయినా ఎక్కువ బస్సులు నడిపించాలని భక్తుల కష్టాలు తీర్చాలని వారి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో స్థానిక సీఐ ఆర్టీసీ డిఎం కు లెటర్ ఇవ్వడం జరిగింది ఓవర్లోడ్ బస్సులపైన స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ కూడా ఆలయ ఈవో గారికి లెటర్ పెట్టడం జరిగింది కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఆలయ ఈవో. ఇప్పటికైనా దేవస్థాన అధికారులు కళ్ళు తెరిచి భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో దృష్టి సారించాలని వేడుకుంటున్నారు భక్తులు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్


జగిత్యాల : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల మార్చి 1వ తేదీ నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించొద్దన్నారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడొద్దని సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలన్నారు.

# మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం అమలు పకడ్బందీగా చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్




అనంతపురం(విజయ సారథి):మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం అమలు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాన్యువల్ స్కావెంజర్స్ వ్యవస్థ నిర్మూలనపై మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా పంచాయతీ అధికారి మరియు సంబంధిత అధికారులతో జిల్లా విజిలెన్స్ కమిటీ (మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం - 2013) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.×- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకురావడానికి మెంబర్లు కృషి చేయాలన్నారు. మ్యాన్ హోల్ లో మనసులను దింపుతున్నారని, ఇంతకుముందు అలా చేసిన అధికారులపై విచారణ చేసి షోకాజ్ నోటీసులు ఇచ్చి తగిన చర్యలు తీసుకోవాలని తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు. ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పారిశుద్ధ కార్మికులకు అన్ని మున్సిపాలిటీలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్లతో వాట్సప్ గ్రూప్ తయారు చేయాలని, అందులో అన్ని రకాల సమాచారం అందించాలన్నారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహణ గురించి ప్రజా ప్రతినిధులతో మాట్లాడి సమాచారం ఇవ్వాలన్నారు. పారిశుద్ధ కార్మికులకు బట్టలు, సబ్బులు, రేడియో జాకెట్, బ్లౌజులు, యూనిఫామ్, తదితర అన్ని రకాల పరికరాలు అందించడంతోపాటు వాటిని రోజు ఉపయోగించేలా చూడాలని, పరికరాలు ఉపయోగించేలా కార్మికులకు మెంబర్లు తెలియజేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలలో ఎంతమంది కార్మికులు ఉన్నారు, ఎన్ని పరికరాలు అవసరమవుతాయి, ఇప్పటివరకు ఎన్ని అందించారు అనేదానిపై నివేదిక అందించాలన్నారు. కార్మికులకు సక్రమంగా జీతాలు ఇవ్వాలన్నారు. ఎవరైనా మెంబర్లు సమావేశంలో సమస్యలను తెలియజేయాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. స్వయం సహాయక సంఘాలలో సఫాయికర్మచారిలు ఉన్నారని, వారికి ప్రాధాన్యత ఇచ్చి రుణాలు, శిక్షణ అందించేలా చూడాలని మున్సిపల్ కమిషనర్, ఎల్డిఎంలను ఆదేశించారు. గతంలో మాన్యువల్ స్కావెంజర్స్ గా పనిచేసిన వారికి ప్రభుత్వం నుంచి ఏ విధమైన సాయం అందించారో నివేదిక అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా మాన్యువల్ స్కావెంజర్స్ పనిచేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే ధ్రువీకరణ చేయాలని ఆదేశించారు. నెలకు ఒకసారి పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించాలని, వారి కుటుంబ సభ్యులకు కూడా హెల్త్ చెకప్ చేయాలని, క్యాంపులకు ఎంతమంది వచ్చారు అనేది రిపోర్టు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా మెంబర్ పెన్నోబులేసు మాట్లాడుతూ గతంలో పనిచేసిన మాన్యువల్ స్కావెంజర్స్ కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పనకి అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయమై ఆయా కాలనీలలో మెప్మా కోఆర్డినేటర్స్ తో కలిపి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అధికారుల దృష్టికి ఎలాంటి సమస్య వచ్చినా దానిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.- ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, డ్వామా పిడి సలీమ్ బాషా, హౌసింగ్ పిడి శైలజ, ఎల్డిఎం నర్సింగరావు, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిఎంఅండ్హెచ్ఓ డా.ఈబి.దేవి, మెంబర్లు వినోద్ కుమార్, రియాజ్ భాష, పద్మావతి, మున్సిపల్ కమిషనర్ లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలి

## రసాయనక ఎరువ్వులు, క్రిమిసంహారక మందులకు స్వస్తి చెప్పండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):జిల్లాలోని రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ లో రైతు సాధికారిక సంస్థ - ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రైతు సంఘాల సభ్యులను, రైతులను ప్రోత్సహించారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి నాగరాజు, జిల్లా పట్టు పరిశ్రమల అధికారి పరమేశ్వరి, కెవికె సైంటిస్ట్ బాలరాజు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి తదితర వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపేందుకు ముందుకు రావాలని సూచించారు. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వల్ల సారవంతమైన భూమి నిస్సారమై పోవడమే కాకుండా మనిషి ఆరోగ్యం కూడా దెబ్బ తినే సందర్భాలు అనేకం ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతిని మానవ జీవిత కాలం త్వరగా ముగిసిపోయే అవకాశాలున్నాయన్నారు. ఆహారపు అలవాట్లు సరిగ్గా పాటించకపోతే భవిష్యత్తులో భావితరాల వారు తీవ్ర అనారోగ్య ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. పూర్వపు రోజుల్లో మట్టి పాత్రల్లో ఆహార పదార్థాలు వండి సేవించే వారని, ప్రస్తుత రోజుల్లో ప్రెషర్ కుక్కర్లలో ఆహార పదార్థాలు వండడం వల్ల సంబంధిత మెటల్ నెమ్మదిగా ఆహార పదార్థాల్లో చేరి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు అనారోగ్య పరిస్థితులు దరిచేరవన్నారు. ప్రకృతి వ్యవసాయంలో శ్రమ అధికంగా ఉన్నప్పటికీ తక్కువ పెట్టుబడితో పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించే స్థాయికి రావాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు వేల్యూ ఎడిషన్ జత చేసి బ్రాండింగ్ తో మార్కెటింగ్ సౌకర్యం కలిగిస్తే అధిక లాభాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో నాణ్యమైన ఉత్పత్తులతో పాటు బ్రాండింగ్





ఇవ్వగలిగే స్థాయికి జిల్లా రైతులు రావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 1633అంగన్వాడీ కేంద్రాలు, 86 సంక్షేమ వసతి గృహాల ఆవరణలో కిచెన్ గార్డులు ఏర్పాటు చేసి ఆకుకూరలు పెంచి ఆహార పదార్థాల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాలను ప్రకృతి వ్యవసాయ జిల్లాగా మార్చేందుకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై అధికారులు, శాస్త్రవేత్తలు వ్యవసాయ విధానాల పద్ధతులపై అవగాహన కల్పించారు. అంతకుముందు ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరిస్తున్న రైతులు బాల మద్దిలేటి, పగడం వెంకటేశ్వర్లు, మార్తమ్మ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో దేశవాళి వరి విత్తనాల్లో ఎన్నో పోషక విలువలు ఉన్నాయన్నారు. పిల్లాయి సాంబ, పొంగారు పొంగారు రైస్, మైసూర్ మల్లిక చిట్టి, చిట్టి ముత్యాలు, కాలనమ్మ , శివుని సాంబ తదితర పదిరకాల దేశవాళి విత్తనాల గురించి రైతులకు వివరించారు. జిల్లాలో విలేజ్ మాల్ ఏర్పాటు చేస్తే అన్ని రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. అంతకుముందు ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు.

# ఎంఎస్ఎంఈ ల సాధికారత తోనే.. దేశ సాధికారిక సాధ్యం..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో మెగా ఎంఎస్ఎంఈ ఔట్ రీచ్ క్యాంప్




కడప(విజయ సారథి):సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)ల సాధికారతతోనే.. దేశ సామాజిక, ఆర్థిక పరిపుష్టి సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం కడప-పులివెందుల రోడ్డులోని మహాలక్ష్మి ఫంక్షన్ హాలులో యూనియన్ బ్యాంకు వారు ఏర్పాటు చేసిన "మెగా ఎంఎస్ఎంఈ ఔట్ రీచ్ క్యాంపు" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా.. వారితో పాటు యూనియన్ బ్యాంకు ఎంఎస్ఎంఈ జి.ఎం. జి.కె. సుధాకర్, కడప రీజినల్ మేనేజర్ లక్ష్మి తులసి హాజరయ్యారు.×× ఈ సందర్భంగా.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. కడప యూనియన్ బ్యాంకు సంస్థ.. ఎంఎస్ఎంఈ ల కోసం ప్రత్యేక ఔట్ రీచ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో వ్యాపార, పెట్టుబడి ధోరణిలో.. పారిశ్రామిక రంగం వైపు అవగాహన పెంచడం అభినందనీయం అన్నారు. ఇప్పటి వరకు ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏ బ్యాంకు కూడా నిర్వహించలేనిది.. యూనియన్ బ్యాంకు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. మన రాష్ట్ర పెట్టుబడి మూలాలన్నీ యూనియన్ బ్యాంకులో నిక్షిప్తమై ఉన్నాయని.. ఈ సంస్థ ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేటు రంగాల నుండి కోట్లాది రూపాయల పెట్టుబడి లావాదేవీలు కొనసాగుతున్నాయన్నారు. దేశంలో 10 లక్షల నుండి 120 కోట్ల పెట్టుబడితో నిర్వహించే ప్రతి పరిశ్రమను సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల క్రింద చేర్చడం జగిందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు.. దేశం సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే.. భారీ పరిశ్రమలతో పాటు ఎంఎస్ఎంఈ ల పురోభివృద్ధి కూడా ఎంతో ముఖ్యం అన్నారు. పరిశ్రమలలో ఒక భాగంగా ఉన్న ఎంఎస్ఎంఈ విభాగాన్ని.. ఒక ప్రత్యేక పారిశ్రామిక రంగంగా ఒక పాలసీని తీసుకురావడం, అందుకు సంబంధించి "ఉద్యం" పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోందన్నారు. ఒక వ్యాపారాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరు ఉద్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని.. ప్రభిత్వం నుండి అందే అన్ని రకాల రాయితీలను పొందాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. దేశంలోనే మొట్టమొదటిగా స్వయం సహాయక సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సహకారంతో.. ఆర్థిక పరిపుష్టిని సాధించాయన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రతీ ఒక్కరూ ఏదో ఒక రంగంలో స్వయం ఉపాధిని పొందుతున్నారంటే.. జిల్లా యంత్రాంగం ఎంతొ కృషి చేస్తోందని అందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకుని.. ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా రాణించాలన్నారు. రాబోయో రోజుల్లో ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలి కుటుంబం.. ఒక నూతన పారిశ్రామిక వేత్తగా రాణించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలకు వేదికగా యూనియన్ బ్యాంకు ముందుకు వెళుతోందన్నారు. జిల్లాలో నలుమూలల వరకు బ్యాంకు సేవలను విస్తృతం చేస్తున్న యూనియన్ బ్యాంకు వారికి ధన్యవాదాలు తెలియజేసారు.×× ఎంఎస్ఎంఈ జి.ఎం. జి.కె. సుధాకర్ మాట్లాడుతూ... ఎంఎస్ఎంఈ లబ్ధిదారులకు సెక్యూరిటీ లేకుండా సుమారు ఐదు కోట్ల రుణాలను అందించేందుకు యూనియన్ బ్యాంకు సంస్థ రుణాలను అందిస్తోందన్నారు. ముఖ్యంగా నారీశక్తి, యువశక్తి వంటి ఔట్ రీచ్ యాక్టివిటీ రుణాలను, చేనేత సంఘాలకు ముద్ర లోన్లు, అలాగే బీసీ వర్గాలకు పిఎం విశ్వకర్మ రుణాలను విస్తృతంగా అందిస్తున్న సంస్థ యూనియన్ బ్యాంకు మాత్రమే అని సగర్వంగా చెబుతున్నామన్నారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందుకుని ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా రాణించాలన్నారు.×× యూనియన్ బ్యాంకు కడప రీజనల్ మేనేజర్ లక్ష్మి తులసి మాట్లాడుతూ... ప్రస్తుతం కడప రీజియన్ పరిధిలో 48 బ్రాంచులతో యూనియన్ బ్యాంకు బ్యాంకింగ్ సేవల్లో విస్తృతమైన సేవలు అందిస్తోందన్నారు. జిల్లాలో 551 మందికి 150 కోట్లకు పైగా నారీశక్తి పథకం ద్వారా రుణాలను అందివ్వడం జరిగిందన్నారు. కడప రీజియన్ పరిధిలో ప్రస్తుతం 600 కోట్లతో ఎమ్.ఎస్.ఎంఈ. లకు రుణాలను అందివ్వడం గర్వించదగ్గ విషయం అన్నారు. ×× ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో 400 మంది ఎస్.హెచ్.జి. గ్రూపులకు మంజూరైన రూ.20 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో 200 గ్రూపులకు చెందిన రూ.12 కోట్ల రుణాలకు సంబంధించి మెగా చెక్కులను, మహిళా సంఘ సభ్యులకు, అలాగే.. చేనేత సంఘాలకు మంజూరు చేసిన కోటి రువుఆయాలు, బీసీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన రూ. 6.12 కోట్లను లబ్ధిదారులకు కూడా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అలాగే... ఉమెన్ ఎంపోవర్మెంట్ క్రింద పలువురు ఎంపిక చేసిన మహిళలకు ప్రోత్సాహక బహుమానాలు కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ, మెప్మా, ఐసిడిఎస్ పీడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, శ్రీలక్ష్మి హ్యాండ్ లూమ్స్ ఏడీ పిచ్చేసేశ్వర రావు, బీసీ కార్పోరేషన్ ఈడీ జయసింహ, యూబీఐ అన్ని శాఖల బిఎం లు, బ్యాంకు ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ కృషి వల్లే ఏపీకి ఆర్సిలర్ మిట్టల్ ఉక్కు పరిశ్రమ:రాష్ట్ర మంత్రి టి.జి భరత్..

## రూ.1,47,162 కోట్ల ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగావకాశాలు


అమరావతి/కర్నూలు(విజయ సారథి):రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ కృషి వలనే రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలంలో.. పేరుగాంచిన ఆర్సిలర్ మిట్టల్ ఌ నిప్పాన్ స్టీల్ పరిశ్రమ రాబోతుందన్నారు. రూ.1,47,162 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడితో (1వ దశలో రూ.61,780 కోట్లు, 2వ దశలో రూ.85,382 కోట్లు) ఈ పరిశ్రమ ఏర్పాటవుతుందని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. 17.8 ఎంటిపిఏ సామర్థ్యంతో 2 దశలలో (మొదటి దశలో 7.3 ఎంటిపిఏ ఌ 2వ దశలో 10.5 ఎంటిపిఏ) ఏకీకృత ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తారన్నారు. అప్పట్లో ఒడిశాలో పరిశ్రమ పెట్టాలన్న ఆలోచన వారికి ఉండిందన్నారు. 2018లో దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మంత్రి నారా లోకేష్.. ఆదిత్య మిట్టల్‌ను కలిసి పరిశ్రమను ఏపీలో పెట్టాలన్న దానిపై



చర్చించినట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. అయితే 2019లో ప్రభుత్వం మారడంతో ఏపీలో పరిశ్రమ పెట్టాలని ప్రభుత్వం కోరినా అది జరగలేదన్నారు. తీరా మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వం రావడంతో ఒకే ఒక్క జూమ్ కాల్‌లో లోకేష్.. ఆదిత్య మిట్టల్‌తో మాట్లాడి ఏపీలో పరిశ్రమను పెట్టేలా ఒప్పించారని మంత్రి టి.జి భరత్ తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం, ఎన్డీయే ప్రభుత్వం ఉందన్న నమ్మకంతోనే పరిశ్రమ రాష్ట్రానికి వచ్చిందన్నారు. దేశంలోనే అతిపెద్ద ఉక్కు పరిశ్రమగా ఇది నిలిచిపోతుందన్నారు. ఇటీవల జరిగిన దావోస్ సదస్సులో కూడా ఏపీని బాగా ప్రమోట్ చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను పెట్టుబడిదారులకు వివరించినట్లు మంత్రి తెలిపారు.

# గిరిజనులపై కుట్రచేస్తే సహించ.

భద్రాద్రి కొత్తగూడెం(విజయ సారథి):ఏజెన్సీ ప్రాంతంలో అమాయక గిరిజనులపై అసత్య ప్రచారం, తప్పుడు కథనాలు, కుట్రపూరిత ఆరోపణలు చేసే దుష్టశక్తులకు సరైన బుద్ధి చెప్తాం. గిరిజనుల నిస్సహాయతను లాభదాయకంగా మార్చుకుని, వారి పరువుకు భంగం కలిగించాలని చూస్తే ఆ వ్యక్తులకు గిరిజన సమాజం గట్టిగా బుద్ధి చెబుతుంది. ఇక మీకు తగిన గుణపాఠం తప్పదు!తప్పుడు ఆడియోలు, వీడియోలు సృష్టించి, గిరిజన యువతను టార్గెట్ చేయడం సరైన పద్ధతి కాదు. తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలి, లేకుంటే ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలకు పూనుకుంటాం.తప్పుడు కథనాలు ప్రచారం చేసే ప్రతి ఒక్కరి పేర్లు బహిర్గతం చేసి, వాళ్ల కుట్రలను తిప్పి కొడతాం. ఇక నుంచి గిరిజనులపై అసత్య ఆరోపణలు చేసే ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలకు పూనుకుంటాం."గిరిజనుల గౌరవాన్ని తాకట్టు పెట్టాలనుకునే వాళ్లు కూడా ఆలోచించుకోవాలి.గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన జర్నలిస్టుల ఫోరం, ఎల్ హెచ్ పి ఎస్ సహా గిరిజన సంఘాలు అందరూ ఐక్యమై పోరాడతారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి. భవిష్యత్తులో ఇలాంటి దాడులు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. గిరిజనుల హక్కుల కోసం పోరాడుదాం ? దుష్టశక్తులను ఎదిరిద్దాం.



# ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి

పరకాల: నూతనంగా ఎమ్మెల్సీగా గెలుపొందిన పింగిళి శ్రీపాల్ రెడ్డిని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన వరంగల్ , ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్ రెడ్డి విజయం సాధించడంతో ఆయనపై మరిన్ని బాధ్యతలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. పిఆర్టియు సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేసిన శ్రీపాల్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు అండగా నిలవడం ఆయన పనితనానికి నిదర్శనం అని పేర్కొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com